ఎడిటర్ : రత్నం వారరాజా

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్, గురువారం 4 డిసెంబర్ 2025సంపుటి 100 సంచిక :5 పేజీలు 8వెల/5 రూ

Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krish-

## జీహెచ్ఎంసీ విస్తరణ ప్రక్రియ పూర్తి

**27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు విలీనం**

**నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం**




హైదరాబాద్, **3 డిసెంబర్, తరంగాలు:**
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) విస్తరణపై రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు జీహెచ్ఎంసీలో విలీనం చేసినట్లు ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. విలీనమైన మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో రికార్డులు స్వాధీనం చేసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నది. రికార్డులు స్వాధీనం చేసుకునే బాధ్యత

వివరాలు 2లో..

# గ్లోబల్ సమ్మిట్‌కు రండి

**తెలంగాణ మోడల్‌కు సహకరించండి**

**ప్రధాని మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి**

**అన్నివిధాలుగా సహకరిస్తామన్న మోదీ**

**గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని రాహుల్, ప్రియాంకతో పాటు కేంద్ర మంత్రులకు ఆహ్వానం**

**నార్త్ ఇండియాలో నన్ను పాపులర్ చేస్తున్నారు: సీఎం**



హైదరాబాద్, **2 డిసెంబర్, తరంగాలు:**
భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించే తెలంగాణ రైజింగ్-2047 గ్లోబల్ సమ్మిట్ కు రావాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బుధవారం కాంగ్రెస్ ఎంపీలతో కలిసి పార్లమెంట్‌లో ప్రధాని నరేంద్రమోదీని కలిసి గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ఆహ్వానించారు. గ్లోబల్ సమ్మిట్ కోసం ప్రత్యేకంగా ముద్రించిన ఆహ్వానాన్ని ప్రధాని మోదీని సీఎం అందజేశారు. వికసిత్

వివరాలు 3లో..



## భీకర ఎన్‌కౌంటర్

**ఛత్తీస్‌గఢ్‌లో 12 మంది మావోయిస్టులు మృతి**

**ముగ్గురు డీఆర్‌జీ జవాన్లు కూడా..**

**ఘటనా స్థలంలో పేలుడు సామగ్రి స్వాధీనం**

రాయ్‌పూర్/చర్ల, **2 డిసెంబర్, తరంగాలు:**
దండకారణ్యంలో మరోసారి తుపాకుల మోత మోగింది. మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య భీకర పోరు జరిగింది. బీజాపూర్‌దంతెవాడ జిల్లాల సరిహద్దుల్లోని పశ్చిమ బస్తర్ డివిజన్‌లో బుధవారం తెల్లవారుజామున భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఎదురుకాల్పుల్లో మొత్తం 12 మంది మావోయిస్టులు మృతిచెందారు. అలాగే ముగ్గు రు డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్జీ) జవాన్లు కూడా మృతిచెందారు.మృతులైన జవాన్లలో హెడ్ కానిస్టేబుల్ మోను

వివరాలు 2లో..

# మొరాయించిన చెక్‌ఇన్ సిస్టమ్

**దేశవ్యాప్తంగా ఎయిర్ పోర్టుల్లో సాంకేతిక సమస్యలు - శంషాబాద్ పరిధిలో 19 విమాన సర్వీసులు రదు - ప్రయాణికుల అవస్థలు**






న్యూఢిల్లీ,**3 డిసెంబర్, తరంగాలు:**
దేశవ్యాప్తంగా ఉన్న విమానాశ్రయాల చెక్-ఇన్ సిస్టమ్స్‌లో బుధవారం సాంకేతిక లోపం ఏర్పడింది. దీంతో స్పైసైజెట్, ఆకాశ ఎయిర్, ఎయిర్ ఇండియా విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఆపరేషనల్ సమస్యలతో ఇండిగో విమానయాన సంస్థ ఏకంగా 42 విమానాలను రద్దు చేసింది. మరికొన్ని చోట్ల ఆలస్యంగా విమాన సర్వీసులు నడిచాయి. దీంతో శబరిమల వెళ్లాల్సిన అయ్యప్ప భక్తులు, సాధారణ ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారువిమానాశ్రయ అధికారులు మైక్రోసాఫ్ట్ విం డోస్ సాఫ్ట్‌వేర్ సమస్యల కారణంగా విమాన సర్వీసులను రద్దు చేశామని ప్రకటించారు. కొన్నిచోట్ల అధికారులు మాన్యువల్‌గా చెక్-ఇన్ ప్రక్రియ చేయించి ఫ్లైట్ల రాకపోకలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. సాంకేతిక సమస్యల ప్రభావం హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌పైనా పడింది. గోవా, అహ్మదాబాద్, మదురై, బెంగళూరు, దిల్లీ, భువనేశ్వర్, చెన్నై నుంచి శంషాబాద్‌కు రావాల్సిన

వివరాలు 2లో..

## ఒక సీజన్‌కు ఒక ఎకరాతో ఆరంభించండి

**ప్రకృతి సేద్యంపై రైతులకు ప్రధాని మోదీ పిలుపు**

**బహుళ ప్రయోజనాలున్నాయని వెల్లడి**



2లో..

ప్రజల సొమ్ముతో నెహ్రూ

# బాబ్రీ కట్టాలనుకున్నారు!



**సర్దార్ వల్లాభాయ్ పటేల్ అడ్డుకున్నారు**

**పటేల్ ఖ్యాతిని అణగదొక్కే ఆటలు సాగనివ్వం**

**కేంద్ర రక్షణ శాఖమంత్రి రాజ్‌నాథ్ సింగ్**

న్యూఢిల్లీ, **3 డిసెంబర్, తరంగాలు:**
భారత తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజల నిధులను ఉపయోగించి నెహ్రూ బాబ్రీ మసీద్‌ను నిర్మించాలని అనుకున్నారని ఆయన ఆరోపించారు. దీనిని

వివరాలు 2లో..



## 'ఆరావళి'కి కేంద్రం డెత్ వారెంట్!

**పర్వతాల మరణ శాశనానికి మోదీ ప్రభుత్వం సంతకం**

**మైనింగ్ మాఫియాకు బహిరంగ ఆహ్వానం**

**పర్యావరణ పరిరక్షణపై కేంద్రం నిర్లక్ష్యం**

**ఏఐసీసీ అగ్రనాయకురాలు సోనియా గాంధీ**

2లో..

# భగ్గుమన్న బీజేపీ

**హిందూదేవుళ్లపై సీఎం చేసిన వ్యాఖ్యలపై అందోళన**

**గాంధీభవన్ వైపు దూసుకెళ్లిన బీజేపీ శ్రేణులు పోలీసులు, కార్యకర్తలమధ్య తీవ్ర తోపులాట**

**కాంగ్రెస్ అరాచకాలకు భయపడం: రాంచందర్ రావు**

హైదరాబాద్, **3 డిసెంబర్, తరంగాలు:**
హిందూ దేవుళ్లపై సీఎం చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ ఆందోళనలు చేపట్టింది. దాదాపు 129 ప్రాంతాల్లో జరిగిన నిరసన కార్యక్రమాల్లో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఇందు లో భాగంగానే నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద బుధవారం తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసులు, బీజేపీ శ్రేణుల మధ్య తోపులాట జరిగింది హిందూదేవుళ్లపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీజేపీ మహిళా మోర్చా, యువ మోర్చా కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ దిష్టిబొమ్మలు దహనం చేశారు. అయితే బీజేపీ శ్రేణులు ఒక్కసారిగా గాంధీభవన్ వైపు ర్యాలీగా దూసుకెళ్లే క్రమంలో పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో కార్యకర్తలకు, పోలీసులకు మధ్య తీవ్ర

వివరాలు 2లో..



# విద్యుత్తు ఛార్జీలు పెంచేది లేదు

**అందరి మార్గం ప్రకృతి సేద్యం కావాలి**

**భూగర్భ జలాల పెంపుతోనే కరవుకు పరిష్కారం**

**వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు ప్రోత్సాహకాలు**

**సీఎం చంద్రబాబు**

3లో..





2లో..

పొగాకు ఉత్పత్తులపై

## ఎక్సైజ్ సుంకం

**ముడి పొగాకుపై 60-70% విధింపు**

**వెయ్యి చుట్టలపై 25%.. లేదా రూ.5,000**

**వెయ్యి సిగరెట్లపై రూ.2,700 నుంచి రూ.11,000**

**బిల్లుకు లోక్‌సభ ఆమోదం**

# పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకం

దిల్లీ: పొగాకు, దానితో తయారైన ఉత్పత్తులపై అధిక ఎక్సైజ్ సుంకం విధించేందుకు ఉద్దేశించిన 'సెంట్రల్ ఎక్సైజ్ (సవరణ) బిల్లు-2025'కు మూజువాణి ఓటుతో లోక్‌సభ బుధవారం ఆమోదం తెలిపింది. జీఎస్టీ పరిహార సెస్సు ముగిసిన తర్వాత నుంచి చట్టం అమలయ్యేలా బిల్లును ప్రతిపాదించారు. సిగరెట్లు, చుట్టలు, హుక్కా, జర్దా, నమిలే పొగాకుపై ప్రస్తుతం 28% జీఎస్టీతో పాటు వేర్వేరు రేట్లతో సెస్సు ఉంది. త్వరలో ముడి పొగాకుపై 60-70 శాతం ఎక్సైజ్ డ్యూటీ పడనుంది. సిగరెట్లు, చుట్టలపై 25% ఉంటుంది. లేదంటే ప్రతి వెయ్యి చుట్టలకు రూ.5,000 చొప్పున పడుతుంది. పొడవు, ఫిల్టర్ ఆధారంగా ప్రతి వెయ్యి సిగరెట్లకు రూ.2,700 నుంచి రూ.11,000 వరకు విధిస్తారు. నమిలే పొగాకు విషయంలో ఇది కిలోకు రూ.100 ఉంటుంది. ఇది సెస్సే.. అదనపు పన్ను కాదు: కేంద్రం బిల్లుపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడారు. "పరిహార సెస్సు ఖాతా కింద చెల్లించాల్సిన రుణ బాధ్యతలు తీరిపోయాక సెస్సు ముగుస్తుంది. కొవిడ్ సమయంలో పడిపోయిన ఆదాయ భర్తీకి రాష్ట్రాలు తీసుకున్న రుణాలన్నీ మరో రెండువారాల్లో తీరిపోతాయి. అప్పుడు పరిహార సెస్సు ఉండదు. అందువల్ల మునుపటిలా ఎక్సైజ్ మాకు రావాలని అనుకుంటున్నాం. ఇలా వచ్చే ఆదాయంలో 41 శాతాన్ని రాష్ట్రాలతో పంచుకుంటాం. ఇది సెస్సే తప్ప, అదనపు పన్ను కాదు. ఈ డబ్బును కేంద్రం తీసుకుపోదు. ఇది జీఎస్టీకి ముందూ ఉంది" అని ఆమె వివరించారు. పరిహార సెస్సు ముగిశాక కూడా అయోగ్య వస్తువులపై (డీమెరిట్ గూడ్స్‌పై) పన్ను కొనసాగుతుందని చెప్పారు. "గరిష్ఠంగా 40% చొప్పున జీఎస్టీ ఉంటుంది. ఒకవేళ ఎక్సైజ్ సుంకం వేయకపోతే పొగాకు ఉత్పత్తులపై నికర పన్ను ఇప్పుడున్న స్థాయి నుంచి తగ్గిపోతుంది. అలా జరగకుండా చూడటమే బిల్లు ఉద్దేశం" అని తెలిపారు. రైతుల ప్రయోజనాలూ ముఖ్యమే: పురందేశ్వరి పొగాకు ఉత్పత్తులపై పన్నులు పెంచడం మంచిదే అయినా ఆ పంట సాగుమీద ఆధారపడినవారిపై పడే ప్రభావాన్నీ దృష్టిలో పెట్టుకోవాలని మరికొందరు సూచించారు. చర్చను దగ్గుబాటి పురందేశ్వరి (భాజపా) ప్రారంభిస్తూ.. పొగాకుపై 60 లక్షల మంది రైతులు, రెండు కోట్ల మంది కూలీలు ఆధారపడ్డారని చెప్పారు. పన్నుల్లో మార్పులు చేసేటప్పుడు రైతుల ప్రయోజనాలనూ దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజారోగ్యం కోసం ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు రైతులు విముఖం కాదని చెప్పారు

## జీహెచ్ఎంసీ విస్తరణ ప్రక్రియ పూర్తి

మొదటి పేజీ తరువాయి

డిప్యూటీ కమిషనర్లు, జోనల్ కమిషనర్లకు ప్రభుత్వం అప్పగించింది. దీంతో జీహెచ్ఎంసీ విస్తరణ ప్రక్రియ పూర్తియింది. కాగా, నవంబర్ 25న జరిగిన క్యాబినెట్ సమావేశంలో జీహెచ్ఎంసీ విస్తరణకు సంబంధిం చి.. ఓఆర్ఆర్ లోపల ఉన్న 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు విలీనంపై ఆమోదం తెలిపిన విషయం తెలిసిందేవిలీనమైన వాటిలో పెద్ద అంబర్‌పేట, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయాంజల్, మణికొండ, నార్సిం గి, ఆదిబట్ల, తుక్కుగూడ, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, కోంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్ పేట, బోడుప్పల్, నిజాంపేట్, ఫీర్జాదిగూడ, జవహర్‌నగర్ మున్సిపాలిటీలు ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) విస్తరణపై రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు జీహెచ్ఎంసీలో విలీనం చేసినట్లు ప్రభుత్వం బుధ వారం ఉత్తర్వులు జారీ చేసింది. విలీనమైన మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో రికార్డులు స్వాధీనం చేసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నది. రికార్డులు స్వాధీనం చేసుకునే బాధ్యత డిప్యూటీ కమిషనర్లు, జోనల్ కమిషనర్లకు ప్రభుత్వం అప్పగించిందిదీంతో జీహెచ్ఎంసీ విస్తరణ ప్రక్రియ పూర్తియింది. కాగా, నవంబర్ 25న జరిగిన క్యాబినెట్ సమావేశంలో జీహెచ్ఎంసీ విస్తరణకు సంబంధిం చి.. ఓఆర్ఆర్ లోపల ఉన్న 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు విలీనంపై ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. విలీనమైన వాటిలో పెద్ద అంబర్‌పేట, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయాంజల్, మణికొండ, నార్సిం గి, ఆదిబట్ల, తుక్కుగూడ, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, కోంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్ పేట, బోడుప్పల్, నిజాంపేట్, ఫీర్జాదిగూడ, జవహర్‌నగర్ మున్సిపాలిటీలు ఉన్నాయి.

## మొరాయించిన చెక్‌ఇన్ సిస్టమ్

మొదటి పేజీ తరువాయి

12 విమానాలు, ఇక్కడి నుంచి ఢిల్లీ, మదురై, బెంగ ళూరు, గోవా, కోల్‌కతా, భువనేశ్వర్‌కు వెళ్లాల్సిన ఏడు విమానాలు రద్దయ్యాయి. దీంతో ప్రయాణికులు తీవ్రమైన అవస్థలు ఎదుర్కొన్నారు. హెల్ప్‌డెస్క్‌ల వద్ద గుమిగూడి ఫ్లైట్ల పునరుద్ధరణపై ఆరా తీశారు. అలాగే బెంగళూరు విమానాశ్రయంలోనూ నాలుగు విమానాలు ఆలస్యంగా బయల్దేరాయి. మరోవైపు థర్డ్‌పార్టీ సాయంతో తమ సర్వీసులను పునరుద్ధరించామని 'ఎయిర్ ఇండియా' ప్రకటించింది. సాంకేతిక సమస్య లు, రద్దీ కారణంగా తమ సర్వీసులు రద్దయ్యాయని, ప్రయాణికులు టిక్కెట్ బుకింగ్ సొమ్మును రీఫండ్ చేస్తామని 'ఇండిగో' స్పష్టం చేసింది.

## ఒక సీజన్‌కు ఒక ఎకరాతో ఆరంభించండి

దిల్లీ: భూసారాన్ని దెబ్బతీయడంతో పాటు విపరీతమైన ఖర్చులకు కారణమవుతున్న రసాయన ఎరువులు, పురుగు మందులపై ఆధారపడే వ్యవసాయాన్ని క్రమంగా వీడి ప్రకృతి సేద్యానికి మళ్లాలని రైతులకు ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఒక సీజన్‌కు ఒక ఎకరాతో ప్రకృతి సేద్యాన్ని ప్రారంభించాలని, తద్వారా రాబడి పొందుతూ ఆత్మవిశ్వాసం పెరిగే కొద్దీ దానిని విస్తరించుకోవాలని ఆయన సూచించారు. ప్రకృతి సేద్యం వల్ల దీర్ఘకాలంలో బహుళ ప్రయోజనాలున్నాయని తెలిపారు. భూమి సారవంతం కావడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు సమకూరుతాయని సామాజిక మాధ్యమం 'లింక్డిన్'లో బుధవారం పెట్టిన పోస్టు ద్వారా వివరించారు. గత నెలలో కోయంబత్తూరులో నిర్వహించిన 'దక్షిణ భారత ప్రకృతి సేద్యం సదస్సు-2025'కు రైతుల ఆహ్వానించగా వెళ్లినట్లు ప్రధాని మోదీ తెలిపారు. ప్రకృతి సేద్యం ద్వారా సాధిస్తున్న విజయాలు తననెంతో విస్మయపరిచాయని పేర్కొన్నారు. వ్యవసాయదారులతో పాటు శాస్త్రవేత్తలు, విద్యార్థికులు, వృత్తి నిపుణులు, కార్పొరేట్ ఉద్యోగాలు వదిలి వచ్చిన వ్యక్తులు కూడా ప్రకృతి వ్యవసాయంపై మక్కువ చూపుతున్నారని తన దృష్టికి వచ్చిందని వివరించారు. ప్రకృతి సేద్యం ద్వారా వివిధ రకాల ఆహార ధాన్యాలు పండించడం, అంతర పంటలుగా కూరగాయలు, వివిధ రకాల పండ్ల మొక్కల సాగు, వీటికి అనుబంధంగా పాడి పశువులు, చేపల పెంపకం తదితరాలను చేపట్టి విజయపథంలో కొనసాగుతున్నారని తెలిపారు. సంప్రదాయ పంటల విత్తనాల పరిరక్షణకు జరుగుతున్న ప్రయత్నాలనూ ప్రధాని మోదీ ప్రశంసించారు. వివిధ ఉత్పత్తులకు అదనపు విలువ జోడించి వ్యవసాయాన్ని లాభదాయకంగా మలచుకుంటున్నారని తెలిపారు. సంప్రదాయ సాగు పద్ధతులకు ఆధునిక శాస్త్రవిజ్ఞానం జత కలుస్తుందని, ప్రభుత్వ మద్దతు కూడా ప్రకృతి సేద్యానికి ప్రోత్సాహం ఇస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

### ప్రజల సొమ్ముతో నెహ్రూబాబ్రీ

## కట్టాలనుకున్నారు!

మొదటి పేజీ తరువాయి

సర్దార్ వల్లాభాయ్ పటేల్ అడ్డుకున్నారని తెలిపారు. ఇంకా పటేల్ మరణానంతరం ఆయన స్మారకం కోసం ప్రజలు సేకరించిన నిధులను రోడ్లు, బావుల కోసం వినియోగించాలని నెహ్రూ సూచించినట్లు కేంద్రమంత్రి పేర్కొన్నారు. సర్దార్ వల్లాభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని గుజరాత్ వడోదరలో నిర్వహించిన ఐక్యతా ర్యాలీలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. 'ప్రజాధనంతో అయోధ్యలో బాబ్రీ మసీద్‌ను నిర్మించాలని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అనుకున్నారని, ఈ ప్రతిపాదనను గుజరాతీ బిడ్డ సర్దార్ వల్లాభాయ్ పటేల్ అడ్డుకున్నారని రాజన్‌నాథ్ చెప్పారు. ప్రజల నిధులతో మసీద్‌ను కట్టడానికి పటేల్ అసలే అంగీకరించలేదన్నారదీంతో గుజరాత్‌లోని సోమనాథ్ ఆలయ పునర్‌నిర్మాణాన్ని నెహ్రూ ప్రశ్నించారని పేర్కొన్నారు. ఆలయ పునరుద్ధరణకు అవసరమైన రూ.30 లక్షలను ప్రజలు విరాళంగా ఇచ్చారని, అది పూర్తిగా విభిన్నమైన అంశమని పటేల్ స్పష్టం చేశారని తెలిపారు. ట్రస్టును ఏర్పాటుచేసి ఒక్క రూపాయి కూడా ప్రభుత్వ సొమ్మును తీసుకోకుండా సోమనాథ్ ఆలయాన్ని పునర్ నిర్మించారని పటేల్ నెహ్రూకు తెలిపారుఅచ్చం అలాగే అయోధ్యలోని రామాలయం నిర్మించడానికి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. మొత్తం ఖర్చును దేశ ప్రజలే భరించారు. దీనినే నిజమైన లౌకికవాదం అంటారని రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. వాస్తవానికి సర్దార్ పటేల్ దేశానికి తొలి ప్రధానమంత్రి కావాలని అభిప్రాయపడ్డారుకానీ ఆయన తన రాజకీయ కెరీర్‌లో ఎప్పుడూ హోదాల కోసం పాకులాడలేదని తెలిపారు. ప్రధానమంత్రి అయ్యేందుకు పటేల్‌కు వయసు అడ్డంకిగా మారిందన్న వాదనలను రాజ్‌నాథ్ సింగ్ తోసిపుచ్చారు. 80ఏళ్ల వయసులో మొరార్జీ దేశాయ్ దేశానికి ప్రధాని అయినప్పుడు, అంతకంటే తక్కువ వయసున్న పటేల్‌కు ఎందుకు అర్హత ఉందన్నారు.

పటేల్ స్మారకం నిధులను మళ్లించిన నెహ్రూ

1946లో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవాల్సి ఉందని, అందులో మెజారిటీ సభ్యులు వల్లాభాయ్ పటేల్ పేరును ప్రతిపాదించారని రాజ్‌నాథ్ అన్నారు. కానీ గాంధీజీ వచ్చి నెహ్రూను అధ్యక్షుడిగా చేయాలని, అందుకోసం తప్పుకోవాలని సూచించారు. దీంతో పటేల్ వెంటనే తన దరఖాస్తును విత్‌డ్రా చేసుకున్నారని చెప్పారు. పటేల్ మరణానంతరం ఆయన స్మారకం కోసం పౌరులు నిధులు సేకరించారని, ఈ విషయం నెహ్రూకు తెలియగానే, పటేల్ రైతుల నేతని, అందుకోసం ఈ నిధులను గ్రామాల్లో బావులు, రోడ్లకు ఉపయోగించాలని చెప్పారని ఆరోపించారు. వాస్తవానికి బావులు, రోడ్లను నిర్మించడం ప్రభుత్వ బాధ్యత. కానీ ఎలాగైనా పటేల్ ఖ్యాతిని అణగదొక్కాలని అప్పటి ప్రభుత్వం భావించింద న్నారు. నెహ్రూజీ స్వయంగా ఆయనే భారతరత్న ఇచ్చుకున్నారు. కానీ సర్దార్ వల్లాభాయ్ పటేల్‌కు ఎందుకు భారతరత్న ఇచ్చి గౌరవించలేదని, ప్రధాని మోదీ మాత్రం స్టాట్యూ ఆఫ్ యూనిటీ నిర్మించి వల్లాభాయ్ పటేల్‌కు దక్కాల్సిన గౌరవాన్ని అందించారని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు

## ఆరావళి'కి కేంద్రం డెత్ వారెంట్!

' న్యూఢిల్లీ, డిసెంబర్ 3: బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి, పర్యావరణ పరిరక్షణకు సంబంధించి మోదీ ప్రభుత్వం ప్రత్యేకంగా 'విపరీతమైన ద్వేషపూరిత ధోరణి'తో వ్యవహరిస్తోందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ పేర్కొన్నారు. ఆరావళి కొండలకు ఇప్పుడు 'డెత్ వారెంట్‌పై కేంద్రప్రభుత్వం దాదాపు సంతకం' చేసిందని ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు100 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్న కొండల్లో మైనింగ్ కార్యకాలాపాలు నిర్వహించుకోవచ్చంటూ ఆరావళి పర్వతాల విషయంలో కేంద్ర పర్యాటక శాఖ కొత్త మార్పులు తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలోనే సోనియాగాంధీ ఓ జాతీయ మీడియాకు రాసిన వ్యాసంలో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యాసంలోని కొన్ని వాక్యాలను కాంగ్రెస్ షేర్ చేసింది.

కొండలను ఖతం చేయడానికే..

ఆరావళి శ్రేణిలోని 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తు ఉన్న ఏ కొండలు కూడా మైనింగ్ కు వ్యతిరేకంగా కఠిన నిబంధనలకు లోబడి ఉండవని ప్రభుత్వం ప్రకటించడం దారుణమని, అంటే కొండలను 90శాతం ఖతం చేయడానికి అక్రమ మైనింగ్‌లు, మాఫియాలకు బహిరంగ ఆహ్వానమే అని సోనియాగాంధీ ఆగ్రహించారు. 'గుజరాత్ నుంచి రాజస్థాన్ మీదుగా హర్యానా వరకు విస్తరించి ఉన్న ఆరావళి పర్వతాలు, భారత భౌగోళికంగా, చరిత్రలో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. ఇది థార్ ఎడారి నుంచి గంగా మైదానాల వరకు ఎడారీకరణ వ్యాప్తికి అవరోధంగా పనిచేసింది. రాజస్థాన్‌లోని చిత్తోర్‌గఢ్, రణతంబోర్ వంటి గర్వించదగిన కోటలను రక్షించింది. వాయువ్య భారతదేశం అంతటా సమాజాలకు ఆధ్యాత్మికతకు నిలయంగా నిలిచింది' అని సోనియా పేర్కొన్నారు.

ఏటా 34వేల వరకు మరణాలు

ఆరావళి శ్రేణి ఉత్తర చివరన గల దేశ రాజధాని ఢిల్లీలో ఈ నెలలో వార్షిక పొగమంచు సీజన్‌ను ప్రారంభించిందని సోనియాగాంధీ ఎత్తి చూపారు. 'విషపూరిత గాలిని పీల్చుకుంటూ లక్షలాది మంది పౌరులపై దుమ్ము, పొగ, కణ పదార్థాల పొగమంచు అలుముకుంటోందని పేర్కొన్నారు. 'విషపు పొగమంచు మన వార్షిక దినచర్యలో భాగమైనప్పటికీ, పరిశోధనలు ఇది పూర్తిస్థాయి, నెమ్మదిగా జరిగే ప్రజారోగ్య విషాదం అని చూపిస్తున్నాయి. ఈ కాలుష్యం వల్ల ఏటా కేవలం 10 నగరాల్లోనే మానవ మరణాల అంచనాలు 34వేల వరకు ఉన్నట్లు సోనియా తన 'భారతదేశ పర్యావరణం దుర్భర స్థితి అనే వ్యాసంలో పేర్కొన్నారు. గత వారం వార్తల సారాంశం మరో పరిణామ విషాదాన్ని ప్రతిబింబించాయి. ఇది ఢిల్లీలో పరీక్షించిన భూగర్భ జలాల నమూనాలలో 13%- నుంచి 15% మానవ వినియోగానికి ఆమోదయోగం కావని, ఈ నీళ్లలో పరిమితికి మించి యురేనియం కలిగి ఉన్నాయని కేంద్ర భూగర్భ జల బోర్డు (సీజీడబ్ల్యూబీ) నివేదించిన సంగతి తెలిసిందే'పంజాబ్, హర్యానా నుంచి వచ్చిన నీటి నమూనాలు మరింత ఎక్కువ స్థాయిలో యురేనియం కాలుష్యాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఇది మనకు సిగ్గుచేటు. 'రోజువారీ కార్యకలాపాల కోసం ఈ నీటిని క్రమం తప్పకుండా వినియోగించడం వల్ల ప్రభావితమైన జనాభాపై కలిగే భయానక ఆరోగ్య ప్రభావాల గురించి కేంద్రప్రభుత్వం ఆలోచించడం లేదు' అని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు అన్నారుమోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పర్యావరణ పరిరక్షణకు సంబంధించి ప్రత్యేకంగా క్రూరమైన వైరాన్ని పాటిస్తూ వస్తోంది. సహజ వనరుల దోపిడీని ప్రోత్సహించడానికి, దాని ధోరణిని పర్యావరణంపై పరిణామాలను నిర్లక్ష్యంగా విస్మరించడంతో ప్రత్యేక శ్రద్ధ వహించింది' అని సోనియా చెప్పారు.

పర్యావరణ మంత్రిత్వ శాఖ ఉదాసీనత

అటవీ సంరక్షణ (సవరణ) చట్టం 2023 బడా కంపెనీలకు భూమి, ప్రాజెక్టులను దోచిపెట్టడానికి అటవీ క్లియరెన్స్ నియమాల నుంచి మినహాయించిందని, ఇతర ప్రయోజనాల కోసం మళ్లింపును సులభతరం చేసిందని ఆమె పేర్కొన్నారు. ముసాయిదా పర్యావరణ చట్టం (ఈఐఏ) నోటిఫికేషన్ 2020 ప్రజా విచారణలను నీరుగార్చడానికి, మినహాయింపులను విస్తరించడానికి, సమ్మతి నివేదికను తగ్గించడానికి ప్రయత్నించిందని సోనియా ఆరోపించారు. కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సీఆర్‌జెడ్) నోటిఫికేషన్ 2018 భారతదేశ తీరప్రాంతాల వెంబడి నిర్మాణ నియమాలను సడలించిందన్నారు. పర్యావరణపరంగా సున్నితమైన తీరప్రాంతాలు, మత్స్యకార వర్గాల ఆవాసాలలో వాణిజ్య రియల్ ఎస్టేట్, పారిశ్రామిక కార్యకలాపాలకు డోర్లను బార్లా తెరిచిందని సోనియా ఆరోపించారు. నిబంధనలను బలహీనపరచడం కోసం క్రియాశీలకంగా వ్యవహరిస్తోందని కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ తెలిపారు.

2024లో 65వేల వన్యప్రాణులు ఖాళీ ప్రభుత్వానికి రాజకీయంగా అనుకూలమైనప్పుడు, పర్యావరణాన్ని రక్షించే స్థానిక సమాజాలకు పెరిగిపోతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా గత దశాబ్ద కాలంలో వ్యవహరించిన తీరు అటవీ హక్కుల చట్టం-2006 ఉల్లంఘనలకు గురవుతూ.. అటవీ విస్తీర్ణం కోల్పోతుందని సోనియా ఆరోపించారు'జూన్ 2024లో, దేశవ్యాప్తంగా ఉన్న పులుల సంరక్షణ కేంద్రాల నుంచి దాదాపు 65వేల వాటి కుటుంబాలను ఖాళీచేయాలని జాతీయ పులుల సంరక్షణ అథారిటీ పిలుపునిచ్చింది' అని ఆమె తెలిపారు. ఆశ్చర్యకరంగా, సంబంధిత మంత్రి కూడా అదే వాదనలను ప్రతిధ్వనించారు. ఇది వన్యప్రాణుల (రక్షణ) చట్టం, 1972 స్ఫూర్తిని ఉల్లంఘించడమే కాకుండా, స్థానిక సమాజాలకు వ్యతిరేకంగా పర్యావరణాన్ని దెబ్బతీసిందని సోనియా పేర్కొన్నారు.

## భగ్గుమన్న బీజేపీ

మొదటి పేజీ తరువాయి

వాగ్వాదం, తోపులాట జరిగి ఉద్రిక్తతకు దారితీసిందిపీసీసీ కార్యాలయాన్ని ముట్టడించేందుకు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా. మేకల శిల్పారెడ్డి నాయకత్వంలో బీజేవైఎం, మహిళా మోర్చా కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరారు. పోలీసులు వారిని అడ్డుకుని అరెస్ట్ చేశారుపోలీసులు అడ్డుకునే సమయంలో జరిగిన తోపులాటలో పలువురాకా గాయాలయ్యాయి. శాంతియుత నిరసనకు కూడా అవకాశం ఇవ్వకుండా పోలీసుల దురుసుగా వ్యవహరించడం పట్ల బీజేపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పోలీసులు అరెస్టు చేసిన బీజేపీ నాయకులు, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలన్నారు.

కార్యకర్తలపై పోలీసులతో దాడి: రాంచందర్ రావు

సీఎం రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, బీజేవైఎం, బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతియుత నిరసన కార్యక్రమంపై కాంగ్రెస్ ప్రభుత్వమే పోలీసులను ఉపయోగించి దాడి చేయించడం దమనకాండకు నిదర్శనమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కే ఈ చర్యలను బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందన్నారుఅధికార పార్టీకి తొత్తుల్లా వ్యవహరిస్తూ పోలీసులు ప్రదర్శించిన ఈ క్రూరత్వం ప్రజాస్వామ్య విలువలను అవమానించినట్లేనని, కాంగ్రెస్ అరాచకాలు, అక్రమ అరెస్టులు చూసి బీజేపీ భయపడదని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. హిందువుల గౌరవాన్ని కాపాడడం, ప్రజాస్వామ్య హక్కులను రక్షించడం కోసం బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

రేవంత్ రెడ్డి కాదు.. రేవంతుద్దీన్: శిల్పారెడ్డి

హిందూ దేవుళ్లపై వ్యాఖ్యలు చేసిన రేవంత్‌రెడ్డి.. రేవంతుద్దీన్ అని బీజేపీ తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పారెడ్డి విమర్శించారు. ప్రశ్నిస్తే.. అక్రమ అరెస్టులు చేస్తారా? అని ప్రశ్నించారు. శాంతియుతంగా ర్యాలీగా బయలుదేరిన మహిళా మోర్చా నాయకులు, కార్యకర్తలను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మహిళలని లాగడం, తోసేయడం, నేలకేసి పడేయడం వంటి అనుచిత చర్యలకు పాల్పడటంతో.. తమకు గాయలయ్యాయని తెలిపారు. ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనకు అడ్డంకులు సృష్టించడం కాంగ్రెస్ ప్రభుత్వ అసహనానికి నిదర్శనమన్నారు. హిందువుల మనోభావాలను, గౌరవాన్ని, విశ్వాసాలను దెబ్బతీసేలా తాగుబోతులు, తిండిబోతులు, పరుషమైన ఉదాహరణలతో పోల్చడం అత్యంత బాధాకరమన్నారు. వెంటనే ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకొని, హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

పబ్లిసిటీ కోసమే : డీకే అరుణ

పబ్లిసిటీ కోసమే సీఎం రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్లపై హేళన చేస్తూ వ్యాఖ్యలు చేశారని బీజేపీ ఎంపీ డీకే అరుణ తెలిపారు. హిందువులపై కాంగ్రెస్ విషం చిమ్ముతోందని, హిందూ సనాతన ధర్మమంటే సర్వేజనా సుఖినోభవంతని, కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆమె హెచ్చరించారు. సీఎం వ్యాఖ్యలపై బుధవారం ఆమె ఒక ప్రకటనను విడుదల చేశారు. సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆయన అహంకారానికి నిదర్శనమన్నారుఎన్నికలకు ముందు తానే గొప్ప హిందువునంటూ మాట్లాడిన రేవంత్ రెడ్డికి అధికారంలోకి రాగానే హిందువుల మనోభావాలను అవహేళన చేయడం సిగ్గు చేటన్నారు. కేసీఆర్ మాదిరిగానే రేవంత్ రెడ్డి సైతం పబ్లిసిటీ కోసం హిందూ దేవుళ్లపై నోరు పారేసుకోవడం శోచనీయమని తెలిపారు. అందరూ బాగుండాలని కోరుకునేదే హిందూ సనాతన ధర్మమన్నారు. అందులో భాగంగానే ప్రధాని మోదీ ఆధ్వర్యంలో సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ నినాదంతో ప్రతి ఒక్కరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు.

## బెంగాల్ టీచర్ల నియామకాల రద్దు చెల్లదు

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో తీవ్ర వివాదానికి కారణమైన ఉపాధ్యాయుల నియామకాలపై కలకత్తా హైకోర్టు డివిజన్ బెంచ్ బుధవారం కీలక నిర్ణయం వెలువరించింది. ముప్పై రెండు వేల మంది ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల నియామకాలను రద్దు చేసిన ఏకసభ్య ధర్మాసనం తీర్పును కొట్టివేసింది. పరీక్షల్లో ఉత్తీర్ణులు కాలేకపోయిన కొద్దిమంది మొత్తం వ్యవస్థను స్తంభింపజేయడాన్ని అనుమతించరాదని వ్యాఖ్యానించింది. టెట్ పరీక్ష ద్వారా 2016లో 32వేల మంది ఉపాధ్యాయులు నియమితులయ్యారు. ఈ నియామకాల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణపై సీబీఐ దర్యాప్తు జరిపింది. కేవలం 264 మంది విషయంలోనే ఒక మార్కు ఎక్కువ వేసి నియామకాలను ఇచ్చారని తేల్చింది. బయటివారి జోక్యం వల్లనే ఇలా అదనంగా ఒక మార్కును కలిపారనడానికి ఆధారాలు కనిపించలేదని సీబీఐ తెలిపింది.

## భీకర ఎన్‌కౌంటర్

మొదటి పేజీ తరువాయి

వాడది, కానిస్టేబుల్లు దుకారు గోండె, రమేష్ సోడి ఉన్నారు. మరో జవాను సోమ్‌దేవ్ యాదవ్ అనే మరో డీఆర్జీజీ జవాన్‌కు తీవ్రగాయాలయ్యాయి. బీజాపూర్ ఎస్పీ జితేం ద్ర యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. దంతెవాడ- బీజాపూర్ డీఆర్జీ, స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్టీఎఫ్), సీఆర్పీఎఫ్, కోబ్రా కమాం డో బృందాలు సంయుక్తంగా బుధవారం తెల్లవారుజామున కూంబింగ్ ఆపరేషన్ చేపట్టా యిఈక్రమంలో ఉదయం 9 గంటల ప్రాం తంలో వారికి మావోయిస్టులు తారసపడి కాల్పులు ప్రారంభించారు. అప్రమత్తమైన భద్రతా దళాలు వెంటనే ఎదురుకాల్పుల ప్రారంభించాయి. ఇరువైపులా సుమారు అరగంట పాటు భీకరపోరు సాగింది. జవాన్ల ధాటికి తాళలేని మావోయిస్టులు కాల్పులు జరుపుతూ దట్టమైన అటవీప్రాంతంలోకి పారిపోయారు. అనంతరం జవాన్లు ఆ ప్రాం తాన్ని తమ అధీనంలోకి తీసుకున్నారు. ఘటనా స్థలంలో 12 మంది మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే మావోయిస్టులకు చెందిన ఎస్ఎల్ఆర్ రైఫిల్స్, 303 రైఫిల్స్‌తో పాటు ఇతర ఆయుధాలు, పేలుడు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. బస్తర్‌రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించాల్సి వుంది. మృతుల్లో మావోయస్టు పార్టీ పీఎల్జీఏ-2 కమాండర్ మిడియం కూడా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై అక్కడి పోలీసు అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది. తాజా ఎన్‌కౌంటర్‌తో ఈ ఏడాది ఛత్తీస్‌గఢ్ ఎదురుకాల్పుల్లో మృతిచెందిన మావోయిస్టుల సంఖ్య 270కి చేరింది.

# విద్యుత్తు ఛార్జీలు పెంచేది లేదు

రాజమహేంద్రవరం:-నల్లజర్ల, గోపాలపురం: భూమినే జలాశయంగా చేసి, భూగర్భజలాలు పెంచితే కరవుకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ ఏడాది 7వేల టీఎంసీలు సముద్రంలోకి వెళ్లాయని, వీటిలో 200 టీఎంసీలు వాడితే రాష్ట్రంలో కరవు మాటే ఉండదన్నారు. ఎంత ఇబ్బంది అయినా విద్యుత్తు చార్జీలను పెంచబోమని హామీ ఇచ్చారు. తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్లలో కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన బుధవారం నిర్వహించిన 'రైతన్నా మీకోసం' సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో డిసెంబరు 1కి భూగర్భ జలాలు 6.8 మీటర్ల లోతు ఉన్నాయని, ఇవి 3 మీటర్ల స్థాయికి చేరితే విద్యుత్తు రూపంలో రూ.5వేల కోట్లు ఆదా అవుతుందని చెప్పారు. కరవు సీమగా ఉండే రాయలసీమలో (నంద్యాల) నాలుగు మీటర్లుంటే.. గోపాలపురంలో 18 మీటర్ల లోతున భూగర్భ జలాలున్నాయని చెప్పారు. ఆయన తెలిపిన విషయాలిలా ఉన్నాయి ఒకప్పుడు ఎడారిగా ఉన్న రాయలసీమను ఇప్పుడు ఉద్యానరంగ హబ్‌గా మార్చాం. అక్కడ 70-80 రకాల పండ్లు పండిస్తున్నారు. సాగుతో పాటు పాడి పరిశ్రమకూ మొగ్గుచూపితే గిరాకీ ఉంటుంది. ధరలు రకరకాల పరిస్థితులపై ఆధారపడతాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, అమెరికాలో ట్రంప్‌నకు కోపం రావడంతో ఆ ప్రభావం ఆక్వా రైతులపై పడింది అన్నదాత అంటే పంజాబ్, ఏపీ గుర్తొస్తాయి. పంజాబ్ నుంచి రోజూ రెండు రైళ్లలో క్యాన్సర్ రోగులను దిల్లీకి తీసుకెళ్తున్నారు. ఆ పరిస్థితి రాష్ట్రానికి రాకూడదుబిందుసేద్యం విధానాన్ని పరిశీలిస్తున్న సీఎం చంద్రబాబనీటి భద్రతతోనే సాధ్యం: నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు వంటి 5 సూత్రాల అమలే లక్ష్యంగా 'రైతన్నా మీకోసం' నిర్వహిస్తున్నాం. రాష్ట్రంలో 10,800 రైతు సేవాకేంద్రాల పరిధిలో నవంబరు 24 నుంచి 29 వరకు ఇళ్ల వద్దకే సిబ్బంది వచ్చి రైతుల సూచనలు సేకరించారురిజర్వాయర్లలో ఈ ఏడాది 900 టీఎంసీలు, భూగర్భంలో 700 టీఎంసీల జలాలు ఉన్నాయి. తాగునీరు, సాగునీరు, పరిశ్రమలకు ఎద్దడి రానీయకుండా ప్రతి నెలా సమీక్షిస్తున్నాం. ఈ బాధ్యత జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు అప్పగిస్తున్నానుఅప్పు అడిగినా ఇచ్చేవారు లేరవైకాపా పాలనలో రాష్ట్రం విధ్వంసానికి గురైంది. అప్పుడు నేను నిలబడితే.. జనసేన అధినేత పవన్‌కల్యాణ్ సహకరించి ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదన్నారు. భాజపా కూడా రావడంతో 57% ఓట్లతో 96% సీట్లు సాధించాం. గతంలో చేసినదానికంటే ఈ ఐదేళ్లలో మూడింతల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చా. ఓ వైపు సూపర్‌సిక్స్ హామీలు.. మరో వైపు ఖాళీ ఖజానా. అప్పు అడిగినా ఇచ్చేవారు లేరు. అయినా విద్యుత్తు ఛార్జీలు పెంచను. ఇంటిపైన సోలార్, పొలంలో 'కుసుమ్', సబ్‌స్టేషన్లలో ఉత్పత్తి చేయడం ద్వారా ట్రాన్స్‌మిషన్ ఛార్జీలు తగ్గుతాయిద్వారకాతిరుమల మండలం గుండగొలనుకుంటకు చెందిన ఆదర్శ రైతు బొలిశెట్టి గోపాలకృష్ణను సత్కరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాడు భూదస్త్రాలన్నీ మార్చేశారుగత ప్రభుత్వంలో భూ దస్త్రాలన్నీ మార్చేశారు. ఈ సమస్యను పరిష్కరిస్తాం. వాళ్లకు ఇష్టం లేని వ్యక్తులు, మాటవినని వారివి, వైకాపా నేతలు కబ్జాచేసే భూములను 22ఏలో చేర్చారు. మాకు వచ్చే అర్జీల్లో 80% అవే ఉంటున్నాయి. ప్రస్తుతం తొలి పది రోగాల్లో మధుమేహం, రక్తపోటు ఉన్నాయి. సంజీవని ప్రాజెక్ట్ పెద్ద గేమ్‌ఛేంజర్ అవుతుంది గుంతలు పడిన రోడ్లన్నింటికీ జనవరిలోగా మరమ్మతులు చేస్తాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేష్, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు. వినూత్న ఆలోచనలతో వస్తే ప్రోత్సాహరైతులు వినూత్న ఆలోచనలతో వస్తే ఆర్థిక, సాంకేతిక సహాయం అందిస్తాం. కొందరు పదుల ఎకరాల్లో ఒకే పంట వేస్తున్నారు. ఇంకొందరు ఒకటి రెండు ఎకరాల్లో వరి, చేపలు, ఉద్యానపంటలు వేసి రూ.2.20 లక్షలు సంపాదిస్తున్నారు. చిత్తూరులో ఓ మామిడి రైతు పండ్లకు కవర్లు పెడితే టన్ను రూ.30వేలు పలికింది. అలా కట్టని రైతు వద్ద కిలో రూ.5కు కొనే నాథుడు లేరు.రైతన్నా.. మీ కోసం కార్యక్రమంలో పాల్గొన్న రైతులు ప్రకృతి ఒడిలో... రైతులతో మమేకంహంగూ, ఆర్భాటాలు లేవు.. కూలర్లు కాదు కదా కూర్చునేందుకు కుర్చీలూ లేవు. బుధవారం నల్లజర్లలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనలో వేదికవద్ద కనీసం టెంట్లు కూడా వేయలేదు. ఓ చెట్టు కింద నులకమంచాలపై సీఎం, మంత్రులు, అధికారులు కూర్చున్నారు. అల్లిక పీటలు, సాధారణ కుర్చీల్లో రైతులు కూర్చొని తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఆరుబయటే రెండు గంటలపాటు చర్చ సాగింది.

# గ్లోబల్ సమ్మిట్‌కు రండి

మొదటి పేజి తరువాయి

భారత్ -2047 జాతీయ లక్ష్యంతో ముడిపడి, 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించాలనే దార్శనికతతో తెలంగాణ ముందుకు సాగుతోం దని ప్రధానికి సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా తెంగాణకు చెందిన ప్రాజెక్టులు, అభివృద్ధి పనులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారునీతి ఆయోగ్ నుంచి వచ్చిన ఇన్‌పుట్‌లు, అన్ని రంగాల్లోని నిపుణులతోనే తెలంగాణ రైజింగ్-2027 విజన్ డాక్యుమెంట్‌ను తయారు చేశామని ప్రధానికి సీఎం వివరించారు. గత రెండేళ్లుగా వివిధ రంగాల వారిగా వృద్ధి లక్ష్యాలు, భవిష్యత్ వ్యూహాలు విజన్ డాక్యుమెంట్‌లో ఉన్నాయని, గ్లోబల్ సమ్మిట్‌లో అధికారికంగా ఆవిష్కరించనున్నట్లు సీఎం తెలిపారు. హైదరాబాద్- బెంగళూరు- చెన్నైలను కలుపుతూ బుల్లెట్ రైలు ప్రాజెక్టు ఇవ్వాలని కోరారుహైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఓఆర్‌ఆర్‌ను ట్రిపుల్ ఆర్‌కు అనుసంధానించే రేడియల్ రోడ్లు అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని ప్రధాని మోదీని కోరారు. మన్మోహన్‌సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు గుజరాత్‌కు అన్ని రకాలుగా మద్దతి చ్చారని ఈ సందర్భంగా మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారుప్రధాని మోదీ దీనికి స్పందిస్తూ, మన్మోహన్ ప్రధానిగా ఉన్నప్పు డు గుజరాత్ అభివృద్ధికి సహకరించారని చెప్పారు. మన్మోహన్ గుజరాత్ మోడల్‌కు సహకరించినట్లే.. మీరు తెలంగాణకు సహకరించాలని, కేంద్రం సహకారంతో తెలంగాణ మోడల్ సృష్టిస్తామని రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణకు అన్నిరకాలుగా అవసరమైన సహకారాన్ని అందిస్తామని సీఎం రేవంత్‌రెడ్డికి ప్రధాని మోదీ హామీ ఇచ్చారు.ఆ తర్వాత కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రి యాంక గాంధీ, కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, రాజ్‌నాథ్‌సింగ్, నిర్మలా సీతారామన్ తదితరులను కలిసి గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని విజ్ఞప్తి చేశారు. ఆ తర్వాత కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీని కూడా సీఎం బృందం కలిసి, తెలంగాణ మోడల్ కార్యక్రమాలను వివరించారు. సీఎం వెంట ఢిల్లీలోని ప్రభుత్వ సలహాదారు జితేందర్‌రెడ్డి, ఎంపీలు మల్లు రవి, కుందూరు రఘువీర్‌రెడ్డి, సురేష్‌షెట్కార్, చామల కిరణ్‌కుమా ర్‌రెడ్డి, కడియం కావ్య, గడ్డం వంశీకృష్ణ, అనిల్‌కుమార్ యాదవ్ ఉన్నారు.నార్త్ ఇండియాలో నన్ను పాపులర్ చేస్తున్నార కాంగ్రెస్ పార్టీ హిందూ సమాజంలాంటిదేనని చెప్పే ప్రయత్నం చేశాన ఎడిట్ చేసి దుష్ప్రచారం చేస్తున్నార ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిహైదరాబాద డీసీసీ అధ్యక్షుల అంతర్గత సమావేశంలో తాను మాట్లాడిన అంశాలను ఎడిట్ చేసి విపక్షాలు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా హిందూ సమాజం లాంటిదే అని చెప్పేందుకు తాను ప్రయత్నం చేశానని, దాన్ని వక్రీకరిస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.హిందూ దేవుళ్లపై చేసిన వ్యాఖ్యలను సీఎం రేవంత్‌రెడ్డిని ఢిల్లీలో మీడియా గుర్తు చేయగా.. ఉత్తర భారతదేశంలో తనను పాపులర్ చేస్తున్నందుకు థ్యాంక్స్ అని అక్కడి మీడియా ప్రతినిధులకు తెలిపారు. బుధవారం ఢిల్లీలో ప్రధాని మోదీ, కాంగ్రెస్ నేతలు, కేంద్ర మంత్రులతో భేటీ అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారురాబోయే మరో పదేళ్ల పాటు తెలంగాణలో కాం గ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని, సీఎంగా తానే ఉంటానని రేవంత్‌రెడ్డి జోస్యం చెప్పారు. పార్టీలో సంస్థాగ తంగా తీసుకు రావాల్సిన మార్పులు, స్థానిక ఎన్నికల వేళ వ్యవహరించాల్సిన తీరుపై డీసీసీల సమావేశంలో తాను మాట్లాడినట్లుగా వివరణ ఇచ్చారు.డీసీసీ అధ్యక్షులు వయసులో చిన్నవారైనా.. పెద్ద పదవిలో ఉన్నారనే విష యాన్ని చెప్పే ప్రయత్నం చేసినట్లు చెప్పా రు. తెలంగాణ అభివృద్ధిని బీజేపీ నేతలు అడుగడుగునా అడ్డుకుంటున్నారని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోయినా వారి తీరులో మార్పు రాలేదని అన్నారు.

## పల్నాడు ఎంపీ ప్రశ్న గుంటూరు మంత్రి సమాధానం



దిల్లీ: లోక్‌సభలో బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఆసక్తికర దృశ్యం చోటుచేసుకుంది. తెదేపా తరఫున పల్నాడు జిల్లా నరసరావుపేట నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రశ్నిస్తే... గుంటూరు లోక్‌సభ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సమాధానం ఇవ్వడమే ఇందుకు కారణం. తొలుత లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ తన లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని గిరిజన గ్రామాలకు 4జీ నెట్‌వర్క్ ఎప్పుడు అనుసంధానం చేస్తారని ప్రశ్నించారు. "నేను ప్రాతినిధ్యం వహిస్తున్న పల్నాడు జిల్లాల్లో గిరిజనులు చాలా మంది ఉన్నారు. బొల్లాపల్లి, వెల్దుర్తి, మాచర్ల మండలాల్లో ఎస్టీ జనాభాతోపాటు, పీవీటీజీ ఆవాసప్రాంతాలు అధిక సంఖ్యలో ఉన్నాయి. ఈ గ్రామాల్లో 4జీ నెట్‌వర్క్ ఏర్పాటుకోసం భూమి కేటాయించినా ఇంతవరకూ ఆ సౌకర్యం అందుబాటులోకి తేలేదు. ఈ పీవీటీజీ ప్రాంతాలకు 4జీ నెట్‌వర్క్‌ను అందుబాటులోకి తేవడానికి నిర్దిష్టగడువు ఏమైనా ఉందా?" అని అడిగారు. అందుకు పెమ్మసాని చంద్రశేఖర్ బదులిస్తూ.. "నెట్‌వర్క్‌లేని ప్రాంతాల్లో 27వేల 4జీ నెట్‌వర్క్ టవర్లు ఏర్పాటుచేయాలని మేం నిర్ణయించాం. ఈ ప్రాంతాలు మారుమూల ఉండడంతోపాటు, పర్యావరణ, అటవీ అనుమతుల సమస్యలుకూడా ఉన్నాయి. అందువల్ల ఇలాంటి ప్రాంతాల్లో ఉన్న వాస్తవ సమస్య గురించి తెలుసుకోవడానికి నేను ప్రతి ఎంపీకి లేఖలు రాశాను. దీని ద్వారా స్థానిక ఎంపీ, బీఎస్ఎన్ఎల్ కలిసి పనిచేసి నెట్‌వర్క్ ఏర్పాటును వేగవంతం చేయడానికి వీలవుతుంది. ఏ గ్రామంలో ఏ సమస్య ఉందో కచ్చితంగా చెప్పడం కష్టం. అయినప్పటికీ మేం వాటన్నింటినీ పరిష్కరించి వేగంగా నెట్‌వర్క్ ఏర్పాటుచేయడానికి ప్రయత్నిస్తాం. పల్నాడు నా సొంత ప్రాంతం. ఆ ప్రాంతం కోసం పనిచేయడం నాకెంతో సంతోషం" అని వెల్లడించారు.

## బూతులు మాట్లాడినవారు అసెంబ్లీకి రాలేదు

అమరావతి: 'రాజకీయ నాయకులు సభల్లో మాట్లాడేటప్పుడు భాష, సంస్కృతి చాలా ముఖ్యం. గతంలో బూతులు మాట్లాడినవారెవ్వరూ మళ్లీ అసెంబ్లీకి రాలేదు. బూతులు మాట్లాడిన వారికి ప్రజలు బూత్‌లో ఓట్ల రూపంలో సమాధానం చెప్పారు' అని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు. కృష్ణాజిల్లా కంకిపాడులో భాజపా రాష్ట్రశాఖ బుధవారం నిర్వహించిన 'కర్మణ్యే.. జ్యేష్ఠ కార్యకర్తల ఆత్మీయ సమావేశం'లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 'మొదట దేశం, తర్వాత పార్టీ, ఆ తర్వాతే మనం. రాజకీయ వ్యవస్థలో వారసత్వం కాదు.. జవసత్వం ముఖ్యం. సీనియర్ల అనుభవాలు నేటితరానికి మార్గదర్శకం కావాలి' అని సూచించారుఆపరేషన్ సిందూర్ 2.0 కూడా ఉంటుంది'ఇటీవల బిహార్ ఎన్నికల్లో ఓటుచోరీ నినాదం చేసినవారంతా ఫలితాలు వచ్చాక ఏమయ్యారో మీరు చూశారు. 'సర్' వివాదంపై అవగాహన పెంచుకోవాలి. ఆర్టికల్ 370 రద్దు, అయోధ్యలో రామమందిరం నిర్మాణం.. ట్రిపుల్ తలాక్ రద్దు, కాశీవిశ్వనాథ మందిరం లాంటివి సాకారమయ్యాయి. 2026 మార్చినాటికి నక్సలిజాన్ని రూపుమాపాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఆపరేషన్ సిందూర్ పూర్తికాలేదు.. భాజపా అధికారంలోకి వస్తుందా అన్నారు: ద్త్రాత్రేయహరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ.. 'ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నవారంతా అనేక విజయాలకు నేను భాజపాలో చేరినప్పుడు మీరు బతికుండగా పార్టీ అధికారంలోకి వస్తుందా అని ఒక సీఎం అడిగారు. కచ్చితంగా వస్తామని చెప్పాను. ఇప్పుడు 20 రాష్ట్రాల్లో ఎన్డీయే అధికారంలో ఉంది' అని తెలిపారు, కార్యకర్త వేరు కాదు: మాధభాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ 'పార్టీలోని ప్రస్తుత తరం తమ వద్దకు రావట్లేదనే వెలితి సీనియర్ కార్యకర్తల్లో ఉంది.

## మచిలీపట్నం-రేపల్లె డీపీఆర్ తయారీ

లోక్‌సభలో మాట్లాడుతున్న అశ్వినీ వైష్ణవ్



దిల్లీ: మచిలీపట్నం-రేపల్లె మధ్య 45.30 కిలోమీటర్ల కొత్త లైన్ నిర్మాణానికి అవసరమైన డీపీఆర్ తయారీకోసం క్షేత్రస్థాయి సర్వే మొదలుపెట్టినట్లు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. "దివిసీమ, అవనిగడ్డ ప్రజల దీర్ఘకాల డిమాండ్ అయిన ఈ లైన్ నిర్మాణం ఎప్పటిలోగా పూర్తిచేస్తారు. 2026-27 బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టును పెడుతున్నారా? లేదా?" అని బుధవారం లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి ప్రశ్నించారు. దీనికి సమాధానంగా రైల్వే మంత్రి పై విషయాన్ని వెల్లడించారు. "రేపల్లె- మచిలీపట్నం రైల్వేలైన్ చాలా ముఖ్యమైంది. ఈ ప్రాజెక్టుకు చాలా ప్రాధాన్యం ఇస్తున్నాం. ప్రస్తుతం డీపీఆర్ తయారవుతోంది. దీనికితోడు మచిలీపట్నం-నర్సాపురం మధ్య 74 కిలోమీటర్లు, రేపల్లె-బాపట్ల మధ్య 46 కిలోమీటర్ల కొత్తలైన్లు, గూడూరు-విజయవాడ మధ్య 293 కిలోమీటర్ల నాలుగో లైన్, 49 కిలోమీటర్ల పొడవైన విజయవాడ బైపాస్ లైన్(ఇందుపల్లి-దుగ్గిరాల)లకు డీపీఆర్‌ల తయారీకి అవసరమైన సర్వే చేపట్టడానికి అనుమతులు మంజూరు చేశాం. విజయవాడ-తెనాలి మధ్య మూడో లైన్ నిర్మాణం జరుగుతోంది. గుడివాడ-దుగ్గిరాల మధ్య లైన్ నిర్మాణంపై ప్రస్తుతం సర్వే జరుగుతోంది. గుడివాడ-భీమవరం-నర్సాపురం డబ్లింగ్ పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. 2014కు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైల్వే బడ్జెట్ రూ.886 కోట్లు ఉంటే ఇప్పుడు ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే రూ.9,417 కోట్ల బడ్జెట్ ఇచ్చాం. 2009-14 మధ్యకాలంలో 363 కిలోమీటర్ల ట్రాక్‌లు కొత్తగా అందుబాటులోకి వస్తే 2014-25 మధ్యకాలంలో 1,582 కిలోమీటర్ల ట్రాక్‌లు ప్రారంభమయ్యాయి. ఏప్రిల్ 1 నాటి లెక్కల ప్రకారం రాష్ట్రంలో 12 కొత్తలైన్లు, 27 డబ్లింగ్ పనులు జరుగుతున్నాయి. 4,498 కిలోమీటర్ల పొడవైన ఈ పనులకోసం ప్రభుత్వం రూ.70,231 కోట్లు ఖర్చుపెడుతోంది. గత నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్ పరిధిలో (పూర్తిగా, పాక్షికంగా) 15 కొత్తలైన్లు, 49 డబ్లింగ్ పనుల కోసం 64 సర్వేలు చేపట్టాం. వీటి మొత్తం పొడవు 6,967 కిలోమీటర్లు" అని వివరించారు.

## సంచార్ సాథీ యాప్‌పై వెనక్కి తగ్గిన కేంద్రం

### కొత్త ఫోన్లలో తప్పనిసరనే ఉత్తర్వుల ఉపసంహరణ

దిల్లీ: కొత్తగా విక్రయించే ఫోన్లలో డిఫాల్ట్‌గా సంచార్ సాథీ యాప్‌ను కంపెనీలే పొందుపరచాలన్న వివాదాస్పద నిర్ణయం నుంచి కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. విపక్షాలతోపాటు సాంకేతిక నిపుణుల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమైన నేపథ్యంలో ఈ ఉత్తర్వులను ఉపసంహరించుకుంది. 'సంచార్ సాథీ యాప్‌ను ముందుగానే ఇన్‌స్టాల్ చేయాలన్న నిబంధనను ఉపసంహరించుకుంటున్నాం' అని బుధవారం కమ్యూనికేషన్లశాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. అయితే యాప్ స్టోర్లలో అది అందుబాటులో ఉంటుందని, డౌన్‌లోడ్ చేసుకోవడం స్వచ్ఛందమేనని స్పష్టం చేసింది. సైబర్ నేరాల నుంచి రక్షణ, చోరీకి గురైన ఫోన్లను గుర్తించేందుకు ఈ యాప్‌ను అన్ని ఫోన్లలో తప్పనిసరి చేస్తూ నవంబరు 28వ తేదీన కేంద్ర ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. అయితే పౌరుల కాల్స్‌ను వినడానికి, ఎస్సెమ్మెస్‌లను చూడటానికే ప్రభుత్వం ఈ యాప్‌ను తీసుకొచ్చిందని ప్రతిపక్షాలు, వ్యక్తిగత గోప్యత కోసం పోరాడేవారు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఫోన్ల తయారీదారులైన శాంసంగ్, యాపిల్ సంస్థలూ తమకున్న పరిమితులను ప్రభుత్వానికి విన్నవించాయి.'సంచార్ సాథీ యాప్‌నకు భారీ స్పందన లభిస్తోంది. ఒక్క రోజులో 6 లక్షల డౌన్‌లోడ్లు నమోదయ్యాయి. ఇది కేవలం సైబర్ నేరాల నుంచి పౌరుల భద్రతకు ఉద్దేశించినదే. అయితే ప్రజల నుంచి స్వచ్ఛందంగా స్పందన వస్తున్నందున తప్పనిసరి చేయడం లేదు' అని మంత్రిత్వశాఖ వివరించింది.గూఢచర్యం ఉండదు: సంచార్ సాథీ యాప్ ద్వారా ప్రజలపై గూఢచర్యం సాధ్యమే కాదని, అలాంటిదేదీ దీని ద్వారా జరగదని కమ్యూనికేషన్లశాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్పష్టంచేశారు. బుధవారం కాంగ్రెస్ సభ్యుడు దీపేందర్ సింగ్ హుడ్డా లోక్‌సభలో అడిగిన అనుబంధ ప్రశ్నకు మంత్రి ఈ స్పష్టత ఇచ్చారు. ప్రజల రక్షణే యాప్ ఉద్దేశమని, వాడాలా వద్దా అనేది ఎంపిక చేసుకునే అవకాశాన్ని వారికే ఇచ్చామని చెప్పారు. యాప్‌లో రిజిస్టరు కాకపోతే అది ఆ ఫోన్లో పని చేయదని, అవసరమైతే దానిని తొలగించేందుకూ ఆస్కారం ఉంటుందని తెల్చి చెప్పారు

## బంగ్లాదేశ్ నుంచి గర్భిణి, 8 ఏళ్ల కుమార్తెను దేశంలోకి అనుమతించండి



దిల్లీ: కొన్ని నెలల క్రితం కేంద్రం బంగ్లాదేశీయులుగా ప్రకటించి ఆ దేశంలోకి పంపేసిన సునాలీ ఖాతూన్ అనే గర్భిణిని, ఆమె 8 ఏళ్ల కుమార్తెను దేశంలోకి అనుమతించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. వారికి సహకారం అందించడంతో పాటు ఉచితంగా ప్రసవం చేయాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీల ధర్మాసనం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి బుధవారం సూచించింది. సునాలీ తండ్రి నివాసం ఉంటున్న పశ్చిమ బెంగాల్‌లోని బీర్‌భూమ్ జిల్లాలో ఆశ్రయం పొందడానికి అవకాశం కల్పించింది. దిల్లీలో గత రెండు దశాబ్దాలుగా దినసరి కూలీలుగా పనిచేస్తున్న కుటుంబాలను అదుపులోకి తీసుకుని బంగ్లాదేశీయులుగా ముద్ర వేశారని, వెంటనే ఆ దేశంలోకి అక్రమంగా పంపేశారని సునాలీ తండ్రి తరఫు న్యాయవాదులు కపిల్ సిబల్, సంజయ్ హెగ్డేలు కోర్టుకు నివేదించారు. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ.. తాము వారిని మానవతా కోణంలోనే అనుమతిస్తామని.. ఆ కుటుంబంపై నిఘా కొనసాగుతుందని స్పష్టం చేశారు. వారు బంగ్లాదేశీయులన్న తమ వాదనలో ఎలాంటి మార్పూ లేదని నివేదించారు. బంగ్లాదేశ్‌లోకి సునాలీ కుటుంబం తరలింపు అక్రమమని పేర్కొంటూ సెప్టెంబరు 26న కలకత్తా హైకోర్టు తీర్పు ఇచ్చింది. దీన్ని సవాలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా తాజా ఆదేశాలు వెలువడ్డాయి. ప్రస్తుతానికి వీరిని మానవతా దృక్పథం ఆధారంగానే అనుమతిస్తున్నామని.. తదుపరి వాదనలను ఈ నెల 10న వింటామని చెబుతూ సుప్రీంకోర్టు విచారణను వాయిదా వేసింది.

# ప్రతిభకు అంగవైకల్యం అడ్డు కాదు..

### ఎంపీడీవో టీ జశ్వంత్ కుమార్
### మండలకేంద్రంలోని భవితకేంద్రంలో ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

పాలేరు ఆర్సీ,03 డిసెంబర్ ( తరంగాలు) : ప్రతిభ నిరూపించుకోవాలంటే వైకల్యం అడ్డు కానేకాదని కూసుమంచి ఎంపీడీవో తాటిపాముల జశ్వంత్ కుమార్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని భవితకేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన



కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వైకల్యం ఉందని బాధపడడం కంటే దానిని జయించేందుకు మానసిక సంసిద్ధత ఉంటే ఏదైనా సాధించగలుగుతారని పిల్లలను ఉద్దేశించి అన్నారు. శరీరానికి మాత్రమే వైకల్యం అన్నారు. మనసుకు వైకల్యం ఏమీ ఉండదని, చదువులపై మనసు లగ్నంచేసి అత్యున్నత శిఖరాలు అధిరోహించవచ్చని తెలిపారు. లూయిా బ్రెయిల్ కండ్లు కనిపించకపోయినా కూడా చదువుకుని అంధులకోసం బ్రెయిలీ లిపినే కనుగొన్నారని గుర్తుచేశారు. ఇటీవల కాలంలో అంధులు మనదేశం తరఫున క్రికెట్ ఆడి ప్రపంచ కప్ గెలవడం మనందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ సందర్భంగా అంగవైకల్యం ఉన్న విద్యార్థులకు నిర్వాహకులు పలు అంశాలలో క్రీడాపోటీలు నిర్వహించగా విజేతలకు బహుమతులు ఎంపీడీవో చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్పీ కళ్యాణి, ఫిజియోథెరపిస్ట్ నాగలక్ష్మి, కేర్ టేకర్ పుష్ప, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ అనిత, ఉపాధ్యాయులు భాస్కర్, ఎమ్మార్సీ సిబ్బంది, సీఆర్పీలు పాల్గొన్నారు



# పంట అవశేషాలు కాల్చడం వల్ల భూసారం తగ్గుతుంది

### రైతుశిక్షణ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ సరిత-కూసుమంచి రైతువేదికలో అవగాహన సదస్సు

పాలేరు ఆర్సీ,03 డిసెంబర్ ( తరంగాలు) : పంట అవశేషాలను తగులబెట్టడం కారణంగా భూమిలో సారం తగ్గుతుందని, మేలుచేసే కర్బన రసాయనాలు నశించి రైతులు అధిక పెట్టుబడులు పెట్టాల్సి వస్తుందిని, తద్వారా అధికంగా పెట్టుబడి పెట్టి ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందని రైతుశిక్షణ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ సరిత అన్నారు. బుధవారం కూసుమంచి రైతువేదికలో రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంట అవశేషాలు కలియదున్నుకోవాలని సూచించారు. తద్వారా భూమి సారవంతంగా మారుతుందని తెలిపారు. కాల్చి వేయడం వల్ల మేలుచేసే సూక్ష్మజీవులు నశించి భూమి తన స్వరూపాన్ని కోల్పోతుందని తెలిపారు. సహజసిద్ధంగా



భూమికి సారం పెరగాలంటే అవశేషాలను భూమిలోనే కలియదున్నుకోవాలని సూచించారు. అనంతరం రైతుశిక్షణ కేంద్రం వ్యవసాయాధికారి భాస్కర్ రైతులకు నేరుగా వెదజల్లే



విధానం గురించి అవగాహన కల్పించారు. జీవన ఎరువుల ప్రాముఖ్యతను మరో అధికారిణి అరుణకుమారి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి, ఏఈవోలు జానీ, ప్రియాంక, సౌమ్య, రైతులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ పార్టీలో చేరిన దాసరి అశోక్



కేసముద్రం, మహబూబాబాద్ ప్రతినిధి,డిసెంబర్. 03, తరంగాలు:కేసముద్రం మండలం కోరుకొండ పల్లి గ్రామంలో బిజెపి పార్టీ అభ్యర్థి దాసరి అశోక్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాంకాల భాస్కర్ కి తమ మద్దతు ప్రకటించి తమ అభ్యర్థిత్వాన్ని విరమించుకొని గ్రామ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ ఎస్ పార్టీలో చేరినారు. వారికి టిఆర్ఎస్ మండల పార్టీ తరఫునుంచి గ్రామ పార్టీ తరఫునుంచి ధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా దాసరి అశోక్ మాట్లాడుతూ అధికార పార్టీ అభ్యర్థినీ ఓటమిపాలు చేయడమే ఎజెండగా బీఆర్ఎస్ పార్టీలో చేరానని, నేను పోటీలో ఉండడం మూలంగా ప్రత్యర్థి అభ్యర్థి గెలిచే అవకాశం ఉందని, ఇద్దరు యువకులం ఒకటైయ్యామని అన్నారు. బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి గెలుపు కోసం తన వంతు ఆర్థిక సహాయంతో పాటు గ్రామంలోని వాడవాడల తిరుగుతూ గెలుపు కోసం కృషి చేస్తానని ఈసందర్భంగా అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ పల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు బీ .రామ్మోహన్ రెడ్డి, ఉప్పల్ రెడ్డి , మాజీ ఎంపిటిసి యాకమల్లు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు పి కొమురమల్లు, మాజీ ఎంపిటిసి జి రాజు తదితరులు పాల్గొన్నారు .

### రాజయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య



జఫర్గడ్ ప్రతినిధి, డిసెంబర్ 3,(తరంగాలు ):మండల కేంద్రంలో కందకట్ల రాజయ్య మరణించినందున కందకట్ల రాజయ్య పార్థివ దేహాన్ని స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. వారి తో పాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇల్లందుల బాబు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మంచాల అనిల్, కాంగ్రెస్ నాయకులు రాజు,ఎండీ ఉమెర్,అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిదులు , ముఖ్య నాయకులు మరియు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమాన్ని రగిలించిన శ్రీకాంత్ చారి



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, డిసెంబర్. 03, తరంగాలు:ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తన ఆత్మ బలిదానంతో తెలంగాణ ఉద్యమాన్ని రగిలించిన తొలి అమర వీరుడు శ్రీకాంత్ చారి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు చాగంటి కిషన్ అన్నారు. బుధవారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో శ్రీకాంతచారి వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చాగంటి కిషన్ మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలు అవకాశాలను ఆంధ్ర పాలకులు తెలంగాణ ప్రజలకు దక్కకుండా చేస్తున్న నేపథ్యంలో ప్రత్యేక తెలంగాణ ద్వారా సమస్యలు పరిష్కరించబడతాయని ఉద్యమం లేచిన నేపథ్యంలో ఉద్యమాన్ని ఉవ్వెత్తిన లేపడానికి తన ప్రాణాలను బలిదానం చేసిన అమరవీరుడు శ్రీకాంత్ చారి అని కొనియాడారు. తన శరీరం మంటలతో దహనం అవుతున్న లెక్కచేయకుండా జై తెలంగాణ అంటూ నినదించిన వీరుడని అన్నారు. శ్రీకాంత్ చారి అమరత్వాన్ని తెలంగాణ ప్రజలు మర్చిపోరని అన్నారు. ఎన్నికల ముందు మేనిఫెస్టోలో రాష్ట్ర ప్రభుత్వం పొందుపరిచిన హామీలలో భాగమైన ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం,ఇళ్లను ఇస్తామని ఆమె ఇవ్వడం జరిగింది తక్షణమే ఇచ్చిన హామీని అమలు చేయాలని అన్నారు.అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ రాష్ట్ర స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించి పెన్షన్ సౌకర్యం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు దస్రు నాయక్,మంద భాస్కర్, శివారపు శ్రీధర్, కీర్తి సమ్మయ్య, సోమారపు వెంకటయ్య,కళ్ళెం శ్రీనివాస్, వాంకుడోత్ సూర్య, నర్సిరెడ్డి, రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

### కుర్నా నాగేష్ పార్థివదేహాన్ని సందర్శించిన మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, డిసెంబర్. 03, తరంగాలు:కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన ప్రముఖ ఫోటో గ్రాఫర్ కుర్నా నాగేష్ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఈనేపథ్యంలో ఆయన పార్థివదేహాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.వారితోపాటు మండల కాంగ్రెస్ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ కోశాధికారి మహమ్మద్ తాజోద్దీన్, మాజీ ఉపసర్పంచ్ ఎండీ రఫీ,ముజ్జు షేక్,ఎండీ సమీర్,హరి కృష్ణ,బానోత్ అభిషేక్, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా సిపిఎం

జఫర్గడ్ ప్రతినిధి, డిసెంబర్ 3,(తరంగాలు): కూనూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీతో కలిసి సర్పంచ్ ఎలక్షన్లకు గ్రామానికి సంబంధించిన అన్ని కార్యక్రమాలతో పాలుపంచుకుంటామని సిపిఎం పార్టీ సభ్యులందరూ మనస్ఫూర్తిగా ఒప్పుకోవడం జరిగింది, సిపిఎం పార్టీ నుంచి వార్డు నెంబర్లకు వేసిన వార్డులలో అందరూ విత్ డ్రా చేసుకొని వారు 12వ వార్డు నుంచి రాయపురం బిక్షపతిని నిలబెట్టి మద్దతు కోరుతూ దానికి కాంగ్రెస్ పార్టీ పెద్దలు కార్యకర్తలు అందరూ ఒప్పుకోవడం జరిగింది ఇరువురి ఒప్పందాలు అభిప్రాయాలు అన్నింటికీ ఒప్పుకొని అందరూ సంతోషంగా ఎలక్షన్లో ముందుకు ఎలా సాగాలని నిర్ణయాలు తీసుకోని ఆలోచించడానికి సిద్ధంగా ఉన్నారు.



# ఓటు అనేది కాగితపు ముక్క కాదు -అది గ్రామ భవిష్యత్తు కై నాటే మొక్క

### మద్యం,మాంసం,డబ్బు అనే ప్రలోభాలకు ఆశపడితే... ప్రజలు ప్రశ్నించే హక్కును కోల్పోతారు.
### ప్రజలు స్వార్థంగా ఆలోచించి మోసపోయినంతకాలం-నాయకులు మోసం చేస్తూనే ఉంటారు
### 78 సంవత్సరాల స్వతంత్ర భరతావనిలో జరిగిన గ్రామాల అభివృద్ధి అంతంత మాత్రమే

కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, డిసెంబర్. 0 3, తరంగాలు:గ్రామపంచాయతీ ఎన్నికలు దగ్గరపడుతున్న ఈ సమయంలో, ప్రతి ఓటరు తన చేతిలో ఉన్న ఓటు శక్తిని గుర్తించాలని, నిజాయితీగా గ్రామాన్ని అభివృద్ధి చేసే సమర్థత గల నాయకునికి మాత్రమే ఓటు వేసి గెలిపించుకోవాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టిపిటిఎఫ్ అధ్యక్షులు సురేందర్ మీడియాతో మాట్లాడుతూ ఓటు అంటే ఒక కాగితపు ముక్క కాదని, అదిమన గ్రామ భవిష్యత్తు కై నాటే మొక్క అని, మన అభివృద్ధి దశను నిర్ణయించే శక్తి అని , ఓటు అనేది అమ్ముకునే వస్తువు కాదు- అది మన భవిష్యత్తు కు దిక్సూచి “ అని



అన్నారు.ఎన్నికల సమయంలో కొందరు వ్యక్తులు మద్యం, మాంసం, డబ్బులతో ప్రలోభపెట్టి ఓటర్లను తమ దారిలో నడిపించు కోవాలని చూస్తారని వాళ్ళ ఉచ్చులో పడొద్దని సూచించారు.వారిచ్చే మద్యం, మాంసం తింటే ఏమి మారుతుందివాళ్ళు ఇచ్చే డబ్బులతోనే మన సమస్యలన్నీ తీరిపోతాయా? అని తమకు తామే ప్రశ్నించుకుంటే అర్థమవుతుందని, మన గ్రామ భవిష్యత్తు మన కళ్ళ ముందు సాకారం అవుతుందని అన్నారు.

ఒకవేళ వాళ్ళ ప్రలోభాలకు తలొగ్గి వారికి ఓటేస్తే, ఆ పొరపాటు ఓటు మన గ్రామాన్ని ఐదు సంవత్సరాలు వెనక్కి నెట్టి వేస్తుందని వివరించారు. ఉచితాలకు, తన స్వల్ప కాల ఆనందాలకు అలవాటు పడటం వల్లనే 78 సంవత్సరాల స్వతంత్ర భరతావనిలో జరిగిన గ్రామాల అభివృద్ధి అంతంత మాత్రమేనని దీనికి ప్రజలే పూర్తి బాధ్యత వహించాలని అన్నారు.మన గ్రామం అభివృద్ధి చెందాలన్నా, రోడ్లు, లైట్లు, తాగునీటి సమస్యలు తీరాలన్నా, యువతకు అవకాశాలు రావాలాన్న, గుడి, బడి సక్రమంగా నడవాలన్నా బాధ్యతగల, సేవాభావం గల, గ్రామాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించాలన్న ఆలోచన గల నాయకుడిని ఎన్నుకోవాలని హితువు పలికారు

# ముఖ్యమంత్రివి గాలి మాటలు.... నీటి మూటలు

## పెద్ది సుదర్శన్ రెడ్డి ఫైర్



నర్సంపేట డిసెంబర్ 03: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డివి గాలి మాటలు నీటి మూటలు అని తేలిపోయిందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. బుధవారం పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట పట్టణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఈనెల 5వ తేదీన నిర్వహించే సభ నిర్వహణ తీరు చూస్తుంటే గాలి మాటలు నీటి మూటలుగా కనిపిస్తున్నాయని మెడికల్ కాలేజ్ శంకుస్థాపన జరిగింది అక్కడ శిలాఫలకాలు ఉన్నాయి మిగతా పనులకు సంబంధించి ఎలాంటి అనుమతులు లేవని శంకుస్థాపన కార్యక్రమంలో క్షేత్రస్థాయి నుంచి జిల్లా కలెక్టర్ వరకు రాష్ట్ర ఉన్నతాధికారులు ఎవరు కూడా పాల్గొనడానికి వీలు లేదని చెప్పి ఎన్నికల కమిషన్ నిబంధనలు పెట్టిందని అటెండర్ నుండి ప్రిన్సిపల్ సెక్రెటరీ డిపార్ట్మెంట్ వరకు శంకుస్థాపన కార్యక్రమంలో అధికారులు ఎవరూ పాల్గొనరని ఎన్నికల కమిషన్ సభకు గ్రామపంచాయతీ ఎలక్ట్రోరల్ లిస్టులో ఉండబడిన ఓటర్లు ఎవరు కూడా ఆ సభకు రావడానికి వీలులేదని వారిని తరలించకూడదని చెప్పింది గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నామినేషన్ వేసిన సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డు అభ్యర్థులు కూడా ఈ సభకు రావడానికి వీలులేదని సభలో కనపడితే వారు అనర్హులు అని ఎన్నికల కమిషన్ చెప్పిందని గుర్తు చేశారు వేదిక మీద ఎన్నిక కాబడిన వార్డు మెంబర్ నుంచి ఎమ్మెల్యే వరకు స్వయంగా ముఖ్యమంత్రి వరకు ఎన్నికైన ప్రజాప్రతినిధులు అధికారులు ఎవరూ కూడా ఉండడానికి వీలులేదని ఈనెల 5వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయబోతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వకపోవడం శోచనీయమన్నారు అధికారులను జిల్లా కలెక్టర్ను మెడికల్ డిపార్ట్మెంట్ ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ ఎడ్యుకేషన్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్లు పర్యవేక్షించే అధికారులు ఎవరి వద్ద సరైన సమాచారం లేదని నియోజకవర్గ అభివృద్ధి రెండు సంవత్సరాలలో గొడ్డలి కాటు లెక్కనే ఆగిపోయిందన్నారు రెండు సంవత్సరాల నుండి ఇటు పుల్ల అటు కదల్లేదు అన్నింటి పైన సమీక్ష చేయాలని చెప్పి విజ్ఞప్తి చేశారు ప్రభుత్వ తరపున నర్సంపేటలో ఈనెల 5వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చే పర్యటన సందర్భంగా రేపు బహిరంగ లేక కూడా రిలీజ్ చేస్తున్నట్లు పెద్ది తెలిపారు ముఖ్యమంత్రి దృష్టికి నియోజకవర్గ సమస్యలు తీసుకెళ్లడానికి బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సన్ ప్రీత్ సింగ్ పోలీస్ కమిషనర్ సంప్రదిస్తారని నియోజకవర్గ సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లడానికి అవకాశం ఇవ్వాలని చట్టాలను ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను ఉల్లంఘన జరిగితే పార్టీ తరఫున అధికారులను ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామన్నారు గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు గ్రామ సర్పంచి యొక్క ఎన్నికల కోసం మాత్రమే ఈ సభ నిర్వహిస్తున్నట్లు పెద్ది తెలిపారు ముఖ్యమంత్రి అభివృద్ధి చేసే చిత్తశుద్ధి గల అవగాహన కలిగినటువంటి పార్టీల అభ్యర్థులకు ఓటు వేసి స్థానిక సంస్థల్లో గెలిపించాలని ప్రజలను కోరారు నియోజకవర్గంలో అభివృద్ధి చేసిన టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలిపిస్తారని తెలిపారు ముఖ్యమంత్రి గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓట్లు అడగడానికి మాత్రమే పర్యటనలు సభలు నిర్వహిస్తున్నాడని విషయం ప్రజలకు అర్థమైంది అన్నారు నర్సంపేటలో కూడా గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి కోట్ల విషయంలో మాట్లాడకుండా గెలిచే దమ్ము ముఖ్యమంత్రి కి కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు కేవలం గ్రామపంచాయతీ ఎన్నికల కోసం ముఖ్యమంత్రి ఇంత దిగజారుడుతనం అవసరమా అని ప్రశ్నించారు హెలిక్యాప్టర్ కావాలంటే దాదాపుగా మూడు నుంచి నాలుగు కోట్ల ఖర్చు వస్తుందని వెయ్యి మంది సెక్యూరిటీ అవసరం ఉంటుందని మున్సిపాలిటీలో చీపురు కట్ట కొనడానికి ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదు అధికారులు మున్సిపల్ కార్మికుల వేధింపులకు గురి చేస్తున్నారని కార్మికుల యొక్క హక్కులను కాలరాశి మానసిక ఒత్తిడి చేసి వాళ్లతోటి పనులు చేపిస్తున్నారని గ్రౌండ్స్ కి మున్సిపాలిటీ వాహనాలు ఉపయోగిస్తున్నారని ఐదవ తేదీన నిన్న ప్రకటించిన నియోజకవర్గ సమస్యల మీద పోలీసులు అనుమతించాలని పార్టీ కోరుతున్నట్లు తెలిపారు జిల్లా ఆసుపత్రి గత సంవత్సరం నుంచి అందుబాటులోకి వచ్చిందని అందులో పని చేసేటువంటి ఔట్సోర్సింగ్ కార్మికులకి ఆరు నెలలుగా జీతాలు ఇచ్చే దిక్కు లేదన్నారు కాంగ్రెస్ వాళ్లు ప్రకటించిన దాంట్లో గతంలో హరీష్ రావు చేసిన మెడికల్ కాలేజీకి మళ్ళీ శంకుస్థాపన తప్ప అంతా డోలా అనే పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారు ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి జిల్లా నాయకులు పట్టణ ప్రధాన కార్యదర్శి మాజీ ప్రజా ప్రతినిధులతో పాటు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# దివ్యాంగులే ప్రపంచానికి దిక్సూచి

### దివ్యాంగులు ఈ సమాజానికి స్ఫూర్తి ప్రదాతలు.అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు.లెనిన్ వత్సల్ టోప్పో.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 03, తరంగాలు:బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రం లోని గిరిజన భవన్ లో జిల్లా సంక్షేమ అధికారి సభిత అధ్యక్షతన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ దివ్యాంగుల హక్కులు, అవకాశాలు, సామాజిక బాధ్యతల పై ముఖ్య సందేశాన్ని అందించారు.దివ్యాంగుల జీవన విధానాన్ని మెరుగుపరిచే దిశగా మరిన్ని సంక్షేమ చర్యలను తీసుకెళ్లేందుకు అధికారి వర్గం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. దివ్యాంగులు ఈ సమాజానికి స్ఫూర్తి ప్రదాతలని,ప్రపంచ వేదికపై మన దేశ కీర్తిని చాటిన ఘనత దివ్యాంగులది అన్నారు.వారితో ఆత్మీయంగా మెలగాల్సిన బాధ్యత సమాజంలో ప్రతీ ఒక్కరికీ ఉందని సూచించారు.తదనంతరం జిల్లాకేంద్రం లో నిర్వహించిన క్రీడా పోటీల్లో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి విచ్చేసి పాల్గొని విజేతలుగా నిలిచిన దివ్యాంగ క్రీడాకారులకు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓలు, సూపర్వైజర్లు,దివ్యాంగుల అసోసియేషన్స్, సంఘాల నాయకులు, సభ్యులు, పెద్దఎత్తున దివ్యాంగులు, మరియు సిబ్బంది బి. రాజు, ఎం. హరీష్, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు

## భారత్ వికాస్ పరిషత్ తండ్రిలేని విద్యార్థులకు వరం




మహబూబాబాద్, ప్రతినిధి, డిసెంబర్.03, తరంగాలు:భారత్ వికాస్ పరిషత్ మానుకోట శాఖ మరియు భారత్ వికాస్ పరిషత్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తండ్రి లేని నిరుపేద విద్యార్థి, విద్యార్థులకు ఉపకార వేతనాలు స్థానిక బ్రహ్మకుమారిస్ హాలు నందు పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమం మానుకోట శాఖ అధ్యక్షులు వోబిలిశెట్టి రామకృష్ణ అధ్యక్షతన జరిగినది.భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ శివరామకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి, వారి మాటలలో ఈ యొక్క ట్రస్ట్ అశ్విని సుబ్బారావు గత 40 సంవత్సరాల నుండి ఈ యొక్క కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు.ఈ సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో 600 మంది విద్యార్థినులకు ఈ ఉపకార వేతనాలు అందించినారు.ఇట్టి రూపాయలను విద్యార్థి, విద్యార్థినులు తమ విద్యకు అవసరాల నిమిత్తము మాత్రమే ఖర్చు చేసుకొని మిగతాది,బ్యాంకులో వేసుకొని తదుపరి పై చదువులకు ఉపయోగించుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సౌత్ రీజినల్ కన్వీనర్ సంస్కార్ ఎన్ ప్రభాకర్ రెడ్డి, ఈ యొక్క ప్రోగ్రాం కన్వీనర్ భూపాల్ రెడ్డి,మానుకోట శాఖ వైస్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్,కార్యదర్శి జయ ప్రకాష్ లోయ, సంయుక్త కార్యదర్శి వంకాయలపాటి లెనిన్,కోశాధికారి రేణిగుంట్ల గణేష్,సీనియర్ మెంబర్స్ విశ్వనాథం,పూనం మాల్పాని,డాక్టర్ నాగరాజు, సునీత, నాగరాణి, మార్గం శ్రీనివాసు, బ్రహ్మకుమారీస్ దేవి సిస్టర్, వివిధ స్కూలు కరస్పాండెంట్ లు విద్యార్థినిలు వారి యొక్క తల్లులు, తాతలు, అమ్మమ్మలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ లోకి చేరికలు

జఫర్గడ్ ప్రతినిధి, డిసెంబర్ 3,(తరంగాలు ):మండలం లోని కునూరు గ్రామంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పల్లెపాటి జైపాల్ రెడ్డి, అధ్యక్షతన ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి అధిక సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమం లో మూలగుండ్ల వెంకట్ రెడ్డి,బేతల్లి మైపాల్ రెడ్డి, బేతల్లి సబిత,మైపాల్ రెడ్డి, పల్లెపాటి సంపత్ రెడ్డి, మూలగుండ్ల అశోక్ రెడ్డి, మూల రాఘవరెడ్డి,పల్లె శ్రీనివాస్ రెడ్డి, శాస్త్రబొయిన యాదగిరి, మేకల సంజయ్, చిరబోయిన సాయి కుమార్,చెనబోయిన నాగరాజు,వెంగళ రాములు, చెనబోయిన వెంకటలక్ష్మి, చెనబోయిన సరిత తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

### బి ఆర్ ఎస్ లో భారీ చేరికలు

నర్సంపేట డిసెంబర్ 03 తరంగాలు: స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో గులాబీ జెండా బలపరిచిన అభ్యర్థులు సత్తా చాటాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు బుధవారం నర్సంపేట మండలం కమ్మ పెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోమాండ్ల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు వీరికి పెద్ది గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు పార్టీలో చేరిన వారిలో తడక ప్రశాంత్ అన్వర్ పాషా అల్లే రాకేష్ పెండ్యాల మురళి తో పాటు పలువురు ఉన్నారు అలాగే నెక్కొండ మండలం బిజెపి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీరంగం శ్రీనివాస్ బుధవారం బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు వీరికి పెద్ది సుదర్శన్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అమలు కానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు విద్యార్థులను యువకులను మహిళలను రైతులను అన్ని వర్గాల ప్రజలకు ఆశ






చూపించి పథకాలను అమలు చేయకుండా మొండిచేయి చూపిస్తోందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల కన్వీనర్ కోమాండ్ల గోపాల్ రెడ్డి నాయకులు మిట్టగడపల మల్లయ్య ప్రధాన కార్యదర్శి చిలువేరు శ్రీనివాస్ మాజీ సర్పంచ్ రంగారెడ్డి ఉపసర్పంచ్ తిరుపతి మాజీ ఎంపీటీసీ ప్రతాపరెడ్డి మిట్టగడపల చిరంజీవి బీరం మాధవరెడ్డి పెండ్యాల బిక్షపతి పెండ్యాల మునేందర్ మిట్ట గడుపుల రవి, నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్ మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి పట్టణ పార్టీ అధ్యక్షుడు బిక్షపతి మండల ప్రధాన కార్యదర్శి తాటి పెల్లి శివకుమార్ మాజీ వార్డు మెంబర్ల ఫోరం రాష్ట్ర కార్యదర్శి తోట సాంబయ్య సీనియర్ నాయకులు ఈదునూరి యాకయ్య వరంగల్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు సురేష్ మోడం రాజు ఈదునూరి వెంకన్నతో పాటు పలువురు పాల్గొన్నారు

## బోనిలో దివ్యాంగుల దినోత్సవం



**ఆనందపురం** డిసెంబర్ 03 తరంగాలు: ఆనందపురం మండలం బోని గ్రామంలో దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. టీడీపీ దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చందపరపు కుమార్ ఆధ్వర్యంలో దివ్యాంగులను ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ బుధవారం సన్మానించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. నెల నెలా పెన్షన్లు, ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మహంతి శివాజీ, సురాల సత్య వరప్రసాద్, డిపి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రణస్థలం పంచాయతీ లో - రైతన్న మీకోసం



**రణస్థలం** డిసెంబర్ 03 తరంగాలు:ఎచ్చర్ల నియోజకవర్గం రణస్థలం మండలం రణస్థలం పంచాయతీ లో రైతన్న మీకోసం గ్రామసభ నిర్వహించిన మండల రెవెన్యూ అధికారి కిరణ్ కుమార్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ విజయకుమార్ మరియు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు, రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజి నాయుడు ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపన్యాసం చూపించి వాటి గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా ప్రతి రైతన్నకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను, మంచి ఉత్పత్తులు ఎలా పండించాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ప్రతినిధి మజ్జి వెంకట రమణ, సెక్రటరీ మురళీమోహన్ అగ్రికల్చరల్ అసిస్టెంట్ పూర్ణిమ, వి ఆర్ ఓ , వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది రైతన్నలు స్థానిక పెద్దలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నా

## అరకులోయ"లో డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా శిబిరం



**అరకులోయ** డిసెంబర్ 03 తరంగాలు: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అరకు వ్యాలీ ఎన్ఎస్ఎస్ యూనిట్-1 మరియు యూనిట్-2 ఆధ్వర్యంలో దత్తత తీసుకున్న రవ్వలగూడ, ఆర్.డుంబ్రిగూడ గ్రామాల్లో మంగళవారం నుంచి ప్రారంభమైన ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా మంగళవారం ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మైభారత్ విశాఖపట్నం డిప్యూటీ డైరెక్టర్ జి. మహేశ్వరరావు హాజరయ్యారు. ఆయన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు మైభారత్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్, మైభారత్ కార్యక్రమాల వివరాలు, దేశాభివృద్ధిలో యువత పాత్రపై విస్తృతంగా దిశానిర్దేశం చేశారు. యువత దేశానికి వెన్నుముక. మీరు చేసే ప్రతి చిన్న సేవా కార్యక్రమమే భారత్‌ను గొప్ప దేశంగా తీర్చిదిద్దుతుంది అని ఆయన ప్రోత్సాహికంగా పేర్కొన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రెండు గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ప్రతి కుటుంబాన్ని మైభారత్ పోర్టల్‌లో రిజిస్టర్ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి జి. మహేశ్వరరావును కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్లు, వాలంటీర్లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పి.నాగబాబు, వై. విజయలక్ష్మి, పలువురు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శిగా రెడ్డిపల్లి



**అనకాపల్లి టౌన్** డిసెంబర్ 03 తరంగాలు: భారత్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అనకాపల్లి జిల్లా సహాయ కార్యదర్శిగా రెడ్డిపల్లి అప్పలరా జును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య అనకాపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య జాతీయ సమితి సభ్యుడు జె.వి సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో కమ్యూనిస్టు పార్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్మిక కర్షక నేతగా రెడ్డిపల్లి చేస్తున్న ప్రజా పోరాటాలకు గుర్తింపుగా కమ్యూనిస్టు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శిగా అదనపు బాధ్యతలను నిర్వహించవలసిందిగా కమ్యూనిస్టు పార్టీ ఆదేశించినట్లు తెలిపారు. ఈ మేరకు కార్మిక కర్షక నేత రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ తన మీద నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని కార్మికులు కర్షకులు బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కోసం కమ్యూనిస్టు పార్టీ తరపున రాగద్వేషాలకు అతీతంగా నిర్విరామ పోరాటం కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ మేరకు జిల్లా సహాయ కార్యదర్శిగా ఎంపికైన రెడ్డిపల్లిని చోడవరంలో కమ్యూనిస్టు పార్టీ అనుబంధ ప్రజా సంఘాలు మహిళా సంఘాలు తదితరులు అభినందించారు.

# శ్రీకాంతాచారిని తెలంగాణ మరువదు



ముషీరాబాద్/ఎల్బీనగర్, డిసెంబర్ 03 తరంగాలు: మలిదశ తెలంగాణ ఉద్య మ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారిని తెలంగాణ సమాజం ఎన్నటికీ మర్చి పోదని ప్రజాప్రతినిధులు, నాయకులు అన్నారు. శ్రీకాంతాచారి 16వ వర్ధంతి సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో ఘనంగా నివాళు లర్పించారు. ఎల్బీనగర్‌లో శ్రీకాంతాచారి విగ్రహానికి టీజేఎస్ పార్టీ అధ్యక్షుడు కోదండరామ్ పూల మాల వేసి నివాళు లర్పించారు.అంబర్‌పేట ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఏర్పాటు చేసిన శ్రీకాంతాచారి విగ్రహాన్ని స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఏసిపి కిరణ్ కుమార్, కాచిగూడ ఏసీపి హరీష్ లతో కలిసి ఆవిష్కరించారు. అంబర్‌పేట నియోజకవర్గ విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘం చైర్మన్ నాగారం భాస్కర్ చారి, అధ్యక్షులు గుట్టాల వినోద్ చారి, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ చారి తదితరులు పాల్గొన్నారు. చిక్కడపల్లిలోని పొలిటికల్ ప్రంట్ రాష్ట్ర కార్యాలయంలో శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు ర్పించారుబీసీ పొలిటికల్ ప్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్, కన్వీనర్లు అయిలి వెంకన్నగౌడ్, యెలికట్టే విజయకుమార్‌గౌడ్, అంబాల నారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు. బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు విక్రమ్‌గౌడ్ ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి చిత్రపటానికి నివా ళు లర్పించారు. తెలంగాణ సాహిత్య అకాడమీ సెక్రటరీ బాలాచారి, బీసీ జేఏసీ కన్వీనర్ జాజుల లింగయ్య, జిల్లా అధ్యక్షులు ఇంద్రం రజక, రాష్ట్ర నాయకులు రవి కిరణ్, గోదా రవీందర్ పాల్గొన్నారు. ఉద్యమ కాంక్షను రగిల్చిన శ్రీకాంతాచారి: హరీశ్‌రావమలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి త్యాగాన్ని తెలంగా మరువదని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంతా చారి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఆయన బలిదానం కోట్లాది గుండెల్లో ఉద్యమ కాంక్షను రగిలించిందని గుర్తు చేసుకున్నారు. 'శ్రీకాంతాచారీ... నీ పోరాటం, నీ త్యాగం వృధా కాలేదు.. తెలంగాణ సమాజం నిన్ను ఎప్పటికీ మరువదు' అని ఎక్స్‌లో రాసుకొచ్చారు.

## ఘనంగా దివ్యాంగుల దినోత్సవం



**ఆనందపురం.** డిసెంబర్ 03 తరంగాలు: ఆనందపురం భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారి కె గంగ రాజు దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం కల్పిస్తున్న సేవలు, సదుపాయాలను వినియోగించుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా ఎంపీటీసీ కొట్యాడ రమాదేవి సర్పంచ్ పాల్గొని పిల్లలకోసం తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సహకరిస్తే ఈ విద్యార్థులకు అభిరుచి ఉన్న రంగాలలో రాణిస్తారు అని అన్నారు. కార్యక్రమంలో దివ్యాంగుల జిల్లా నాయకులు అప్పలస్వామి పిల్లలకు దివ్యాంగుల చట్టాలు గురించి తెలియజేశారు. భవిత కేంద్రంలో చదువుచున్న 15 మంది విద్యార్థులకు మరియు ఆనందపురం హై స్కూల్ దివ్యాంగ విద్యార్థులు 20 మందికి సర్పంచ్ చందక లక్ష్మీ సూరిబాబు బహుమతులు అందజేశారు. భవిత కేంద్రంకు బీరువాను బహుకరించారు . కార్యక్రమంలో వైద్యశాఖ అధికారులు, ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పైడిరాజు , సహిత విద్యా ఎస్.ఏ బి. ముత్యాల నాయుడు సహిత విద్యా ఉపాధ్యాయులు కలమట. శ్రీనివాస్ రావు, ఐ నాగమణి మరియు అగన్వాడి టీచర్ కాసులమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

## నోట్ పుస్తకాలు వితరణ



**ఆనందపురం** డిసెంబర్ 03 తరంగాలు: మధురవాడ దగ్గర్లో గల మారికవలసకు చెందిన ఆటో డ్రైవర్ బొత్స దేవిడ్, నర్సింగ్ చదువుతున్న కుమార్తె కు, లీడర్ సొసైటీ ఆధ్వర్యంలో, హెచ్ఓడి. సర్జరీ విభాగం, (కేజీహెచ్ విశ్రాంత సూపర్ డెండెంట్ )డాక్టర్ అర్జున చేతుల మీదుగా నోట్ పుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమంలో లీడర్ సొసైటీ అధ్యక్షులు జంగం జోషి. ఉపాధ్యక్షులు కనకారావు అడ్వైజర్ కోన ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



**మెలియాపుట్టి** డిసెంబర్ 03 తరంగాలు:అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం మెలియాపుట్టి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గల భవిత కేంద్రం వద్ద సహిత ఉపాధ్యాయులు ఎన్.ఝాన్సీ రాణి మరియు పి.శివప్రసాద్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకున్న దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమానికి పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు (ఎంజీఆర్) సౌజన్యంతో 30 మంది దివ్యాంగుల విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన భోజన ప్లేట్లు, గ్లాసులు, గిన్నెలు మరియు పలకలు, స్లేట్ పెన్సిల్స్, కేక్ మరియు స్వీట్స్ ను మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనపాన రాజశేఖర్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి -2 ఎమ్.పద్మనాభం మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.మహాలక్ష్మి చేతుల మీదగా దివ్యాంగుల విద్యార్థిని విద్యార్థులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ బురగాన. చిన్నబాబు, వైస్ చైర్మన్ అలచంద్ర. స్వప్న,టీడీపీ యూనిట్ బూత్ కమిటీ కో కన్వీనర్ దుక్క. శంకర్ రెడ్డి, వార్డు సభ్యులు గాలి రామారావు, గాలి రామకృష్ణా, దివ్యాంగుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**మెలియాపుట్టి** డిసెంబర్ 03 తరంగాలు:మెలియాపుట్టి గ్రామపంచాయతీలో పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆదేశానుసారం బుధవారం రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ యూత్ అధ్యక్షులు బసవ పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం రాష్ట్ర బలం అని అన్నదాతకు అండగా మన మంచి ప్రభుత్వ%శీ% ఉందని అన్నారు. రైతు అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూలస్థంభమని, తమ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతు రాజ్య స్థాపన కోసం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ ప్రెసిడెంట్ బసవ భాస్కర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, వీఆర్వో జరిత, రైతులు పాల్గొన్నారు.

## వసుంధర సచివాలయ పరిధిలో రైతన్న మీకోసం కార్యక్రమం



**మెలియాపుట్టి** డిసెంబర్ 03 తరంగాలు:రైతన్న మీకోసం కార్యక్రమం బుధవారం వసుంధర గ్రామంలో గ్రామంలో రైతులతో కలిసి సర్పంచులు, ఏఎంసి డైరెక్టర్, వార్డ్ మెంబర్లు గ్రామస్తులు అగ్రికల్చర్ వి ఏ రామా ప్రభు, రాద జరిత, వీఆర్వో, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో రైతులకు పలు సూచనలు చేస్తూ విత్తనాలు సబ్సిడీలో లభిస్తున్న, నీటి నిల్వల పైపులు, డ్రోన్ ద్వారా పంట ఉపయోగాలు, గిట్టుబాటు ధర కోసం ధాన్యంలో ఎంత శాతం, 24 గంటల్లో డబ్బులు జమవుతుంది మన దగ్గర్లో ఉన్న చాపరా అన్ని మిల్లులకు తీసుకునే అవకాశం కల్పించారని వి.ఏ రామ ప్రభు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమం అందరి సమక్షంలో జరగడం చాలా సంతోషంగా ఉందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వసుంధర సర్పంచ్ సలాన అప్పలనాయుడు, నడసంద్ర సర్పంచ్ సంతోష్ మజ్జి, ఏఎంసి డైరెక్టర్ చింతల ప్రశాంత్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సలాన రాఘవరావు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నీలకంఠాపురంలో రక్షిత మంచినీటి ట్యాంకు శంకుస్థాపన కార్యక్రమంలో కురుపాం ఎమ్మెల్యే



**కురుపాం** డిసెంబర్ 03 తరంగాలు: కురుపాం మండలం నీలకంఠాపురం గ్రామంలో రక్షిత మంచినీటి సరఫరా పథకంలో భాగంగా 40 వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే గౌరవ శ్రీమతి తోయక జగదీశ్వరి బుధవారం నాడు శంకుస్థాపన చేశారు. గ్రామ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించాలన్న లక్ష్యంతో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకోగా, మొత్తం అంచనా వ్యయం రూ.1 కోటి 19 లక్షలుగా అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంకల్పం ప్రజల ప్రాథమిక అవసరాలైన తాగునీరు, రహదారులు, విద్యుత్ వంటి రంగాల్లో శాశ్వత సౌకర్యాలు అందించడమేనన్నారు. నీలకంఠాపురంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ఈ ట్యాంకు కీలక పాత్ర పోషిస్తుందన్నారు.కార్యక్రమంలో ఏఎంసి చైర్పర్సన్ కద్రక కళావతి, రాష్ట బ్రాహ్మణ డైరెక్టర్ రంజిత్ కుమార్ నాయకో, మండల కన్వీనర్ కొండయ్య, మాజీ సమితి అధ్యక్షురాలు వెంపటాపు భారతి, స్థానిక సర్పంచ్ ఎ మన్మధరావు, మాజీ ఎంపీపీ నీలకంఠేశ్వరరావు నాయకులు ఆరిక విప్లవ కుమార్, రమణమూర్తి, సింహాచలం, ప్రదీప్, శంకర్, సుకేష్, శ్రీను, మంజువాణి, దుర్గారావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



**కురుపాం** డిసెంబర్ 03 తరంగాలు:అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కురుపాం జెపిహెచ్ స్కూల్ లో ప్రధానోపాధ్యాయులు టీ శంకరరావు ఆధ్వర్యంలో ఈ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యా క్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు టి శంకరరావు మాట్లాడుతూ ఇలాంటి సందేశాతాత్మక కార్యాక్రమాలు వలన సి డబ్ల్యూ ఎస్ ఎన్ పిల్లల ఎదుగుదలకు, మానసిక ఉత్తేజాన్ని ఇస్తాయని, మనో ధైర్యాన్ని పెంపొందించవచ్చని, సదరన్ సర్టిఫికెట్స్ ఈ దివ్యంగుల పిల్లలు కి తల్లిదండ్రులు చేయించడం వలన ప్రభుత్వం పెట్టినటువంటి పథకాలకు అర్హులవుతారని తల్లిదండ్రులు అందరు విషయాలపై అవగాహనా కల్గి ఉండాలిని అన్నారు. అవయవలోపాన్ని మరచి, స్వసక్తి తో గర్వం గా జీవించాలి అని అనంతరం ఆటల పోటీలో గెలిచినా విద్యార్థులు కి గిఫ్ట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ కురుపాం 1-ఉపాధ్యాయులు, ఎంపీపీ ఎస్ మంతివలస ప్రధానోపాధ్యాయులు, భవిత కేంద్ర టీచర్స్ ఎం గౌరిశ్వరి, ఎన్ శ్రీదేవి మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎటువంటి ఆంక్షలు లేకుండా రైతులు వద్ద ధాన్యం కొనుగోలు చేయాలి



**కురుపాం** డిసెంబర్ 03 తరంగాలు: కురుపాం నియోజకవర్గం జియ్యమ్మవలస మండలం దంగభద్ర లో రైతులు నూర్పు చేసి భద్రపరచుకొంటున్న ధాన్యాన్ని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు పరిశీలించి రైతులు తో కలసి నిరసన తెలియచేసారు. ఈ సందర్భంగా గంగునాయుడు మాట్లాడుతూ రైతులు వద్ద ధాన్యం ఎటువంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కూటమి ప్రభుత్వం ఈ సంవత్సరం మంత్రులు, ఎమ్మెల్యేలు అధికారులు ధాన్యం కొనుగోలు చేస్తున్నట్టు జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం తప్ప వాస్తవంగా రైతులు వద్ద ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం లేదని అన్నారు. రైతులు వద్ద ధాన్యం 80 కేజీల వద్ద నాలుగు కేజీలు అదనంగా తీసుకుంటున్నారని ఇవి రైస్ మిల్లర్లకు వెళ్తున్నాయని రైస్ మిల్లు వద్ద ఉన్న స్టాకును విచారణ చేసి రైస్ మిల్లర్సపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల వద్ద కొనుగోలు కేంద్రాలు ద్వారా ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు సొంతంగా గన్ని బస్తాలు తెచ్చుకొని భద్రపరుచుకోవడం లేదా 1700 రూపాయల చొప్పున ధాన్యాన్ని అమ్ముకుంటున్నారని అన్నారు దళారుల బారినపడి రైతులు మోసపోతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు లేదని అన్నారు తుఫాను కారణంగా రైతులు వద్ద ధాన్యం తడిసిన పరిస్థితులు ఉన్నాయని కాబట్టి ఎటువంటి ఆంక్షలు లేకుండా రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రవాణాకు వాహనాలు రైతే సమకూర్చుకోవాలని ఆ వాహనం జిపిఎస్ ఆన్లైన్ లింక్ అయి ఉండాలని అధికారులు చెబుతున్నారని దీనివలనే రైతులు కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం అమ్ముకోలేకపోతున్నారని అనివార్యంగా దళారులకు అమ్ముకుంటున్నారని కాబట్టి జిపిఎస్ తో సంబంధం లేకుండా ఏ వాహనంతో రైతు తీసుకొచ్చిన ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులను కదిలించి ఆందోళన చేస్తామని హెచ్చరిక చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కూరంగి సీతారాం పాల్గొన్నారు.

## సెక్యూరిటీ ఎనలిస్ట్ కోర్స్ కు దరఖాస్తుల ఆహ్వానం

**భీమునిపట్నం** డిసెంబర్ 03 తరంగాలు: స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా గవర్నమెంట్ పాలిటెక్నిక్ ఫర్ ఉమెన్ భీమునిపట్నం లో ఉచితంగా సెక్యూరిటీ ఎనాలిస్ట్ కోర్స్ కు మూడు నెలలు పాటు శిక్షణ ఇవ్వనున్నారు. 18 నుండి 35 సంవత్సరాల లోపు వయసు కలిగి, డిగ్రీ లేదా డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ మురళీకృష్ణ తెలిపారు. ఈ మేరకు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆసక్తి గల అభ్యర్థులు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ ఎస్ అన్నపూర్ణ 9014758949 కు సంప్రదించవలసిందిగా కోరారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...



# ఆదిలాబాద్‌కు నేడు సీఎం రాక

ఆదిలాబాద్, డిసెంబర్ 03 తరంగాలు:కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలన 2 ఏళ్ల విజయోత్సవ సభలో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గురువారం జిల్లాకు రానున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు పూర్తయిన సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదిలాబాద్ పట్టణంలో రూ. 500 కోట్లతో చేపట్టను న్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. దీనికి జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడి యం వేదిక కానుందిప్రసంగించనున్నారు. బహిరంగ సభ కు సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు సుదర్శన్ రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి పర్యవేక్షించారు. మరోవైపు సీఎం పర్యటనకు సంబంధించి అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందిమధ్యాహ్నం 2 గంటల వరకు సీఎం ఆదిలాబాద్‌కు చేరుకుంటారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీఅఖిల్ మాహజన్ ఇప్పటికే సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించారు. సీఎం పర్యటన సం దర్భంగా ఆదిలాబాద్ పట్టణంలో ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించేందుకు ఏర్పాటుచే పట్టారుశంకుస్థాపనలు.. ప్రారంభోత్సవాలుఆదిలాబాద్ పట్టణంలో సీఎం రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలో యూఐడీఎఫ్ నిధులు రూ.18.70 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ది పనులకు శంకుస్థాపన చేయనుండగా, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట గల స్థలంలో రూ.1.75 కోట్ల వ్యయంతో మహిళ సంఘం మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ఐఓసీఎల్ పెట్రోల్ బంక్కు సీఎం భూమిపూజ చేస్తారుసీఎస్ఆర్ నిధులు కోటి రూపాయలతో రెండు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, సదుపాయాల కల్పన, నూతన కలెక్టరేట్ భవనం వద్ద రూ. 2.31 కోట్ల వ్యయంతో 33/11 కేవీ సబ్‌స్టేషన్కు శంకుస్థాపన చేస్తారు. వీటితో పాటు పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఎదురుగా రూ.2.60 కోట్ల వ్యయంతో నిర్మించిన డీఎస్పీ, సీఐ, ఎస్ఐ క్వార్టర్లు, రూ.11.93 కోట్ల వ్యయంతో నిర్మించిన క్వార్టర్లను ప్రారంభించనున్నారురూ.2 కోట్ల వ్యయంతో నిర్మించిన భరోసా సెంటర్ను అందుబాటులోకి తీసుకొస్తారు. ఆదిలాబాద్ పట్టణంలోని 160 ఎస్ఎల్ఎఫ్లకు, బ్యాంకు లింకేజీ ద్వారా రూ.19.69 కోట్ల చెక్కులను మహిళ సభ్యులకు అందజేయనున్నారు.

## సోంపురం వర్మీ కంపోస్ట్ కేంద్రం పరిశీలించిన : ఎంపీడీఓ సిహెచ్ సూర్యనారాయణ




**వేపాడ,**డిసెంబర్ 03 తరంగాలు: మండలంలోని సోంపురం సజీవాలయంలో గల చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని బుధవారం ఎంపీడీఓ సిహెచ్ సూర్యనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా రైతన్న మీకోసం కార్యక్రమంలో లేవనెత్తిన సమస్యలపై వర్క్‌షాప్ నిర్వహించి, వాటి పరిష్కారానికి అధికారులకు సూచనలు జారీ చేశారు.తరువాత చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీఓ, ప్రాంగణం చుట్టూ తక్షణమే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శి వి కృష్ణారావుని ఆదేశించారు. తడిచెత్తను వర్మీ కంపోస్ట్ తయారీలో వినియోగించడంపై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అలాగే పొడి చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను వేర్వేరుగా సక్రమంగా నిల్వ చేయాలని సూచించారు.ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులను కూడా ఎంపీడీఓ పరిశీలించి, లక్ష్యాలతో అనుగుణంగా నాణ్యతతో పనులు కొనసాగించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉగ్గిన శ్రీనివాస్ స్వచ్ఛభారత్ కార్మికులు పాల్గొన్నారు.5478

## కేన్సర్ బాది తుడికి ఆర్థిక సహాయం



**హిరమండలం,**డిసెంబర్ 03 తరంగాలు: మేజర్ పంచాయతీ,లోని పంచాయతీ వీధికి చెందిన కళింగపట్నం దుర్గ గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న నేపధ్యంలో ఓ దాత అందజేసిన 8000/- వేల రూపాయలను ఎంపీటీసీ తట్ల శంకరరావు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈయనతోపాటు కైవాడ గిరి మాస్టారు , గ్రామ పెద్దలు అలిగి

## శ్రీ గౌరీ పి.ఎ.సి.ఎస్ ప్రమాణా స్వీకార మహోత్సవం

### ముఖ్య అతిధి గా పాల్గొన్న ఎమ్మెల్యే కొణతాల

**అనకాపల్లి టౌన్,**డిసెంబర్ 03 తరంగాలు: 1958 సంవత్సరంలో స్వర్గీయ వివి రమణ స్థాపించిన శ్రీ గౌరీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పి.ఎ.సి.ఎస్) ప్రమాణా స్వీకార మహోత్సవం బుధవారం అనకాపల్లి రింగ్ రోడ్లో గల పెంటకోట కన్వెన్షన్ లో ఘనంగా జరిగింది. ఈ ప్రమాణస్వీకారం మహోత్సవ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ విచ్చేశారు. ముందుగా వివి రమణ చిత్రపటానికి పూలమాలవేసి నమస్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి నిరుపేదకు ప్రభుత్వ పథకాలు వారింటికి చేరాలని ఎన్నికల ముందు ఏదైతే వాగ్దానం ఇచ్చారో ఆ వాగ్దానాలన్నీ నిలబెట్టుకునేటువంటి కార్యక్రమములో భాగంగా సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నామని ఈ రోజు సహకార బ్యాంకులు కూడా సుమారు 20.17 కోట్లు టర్న్ అవర్, షేర్ హోల్డర్లు 6732 మంది, షేర్ ధనం 56.74 లక్షల, 2067 మంది రుణాలు గాను 27.89 కోట్లు, బంగారు రుణాలు 23 కోట్లు, వ్యవసాయ రుణాలు 5 కోట్లు, రూపాయలు, పెట్టుబడులు 2 కోట్లు, ఎఫ్డి, ఆర్డి, సిటీడీ రూపంలో 39.38 కోట్లు నిధులు మంజూరు 27.%ఎ%89 లక్షలు, కాకుండా 2020 - 25 సంవత్సరం గాను 1.48 కోట్లు రూపాయలతో లాభంలో ఉన్నదన్నారు. ఇప్పుడు ఈ అధ్యక్షులు హయాంలో 75 కోట్లు టర్నోవర్ ఉన్నటువంటి బ్యాంకు టర్నోవర్ సుమారు 120 కోట్ల వరకు తీసుకువెళ్లే అవసరం ఉందని సూచన చేశారు. దీంతో



పాటు కొత్తరకం వ్యాపారం చేయాల్సిన అవసరం ఉందంటూ వ్యవసాయ రుణాలు కాకుండా వ్యవసాయానికి ఉపయోగపడే పని ముట్లపై, యంత్రాలపై రుణాలు ఇస్తే బాగుంటుందని ఈ రుణాలు రైతు నిలబడాలంటే ఆదాయం పెరగాలి ఆదాయం పెరగాలంటే వ్యవసాయ మీద పెట్టుబడి తగ్గాలని వ్యవసాయ యంత్రాల ద్వారా పెట్టుబడి తగ్గి లాభం చేకూరుతుందని రైతుకు ఆదాయం పెరిగితే సహకార బ్యాంకులు బలోపేతం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు, పీలా గోవింద సత్యనారాయణ, డీసీసీబీ చైర్మన్, జనసేన పార్టీ పిఏసి కోన తాతారావు, గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు, తెలుగుదేశం పార్టీ కసింకోట మండల అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు , అనకాపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కర్రీ సత్యనారాయణ, జనసేన, బిజెపి, టిడిపి కూటమి సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

## భీమిలి ఎమ్మెల్యే గంటాను సత్కరించిన అశోక్ చక్రవర్తి



**తగరపువలస** డిసెంబర్ 03 తరంగాలు: స్థానిక భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుదవారం తగరపువలస దివిస్ పార్క్ కు వచ్చిన సందర్భంగా జివిఎంసి 2వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు, చెట్టి అశోక్ చక్రవర్తి, అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి వారి శాలువా మరియు కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని, వారి దివ్య ఆశీస్సులతో ఆయన నాయకత్వం లో భీమిలి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని, ఇక్కడి ప్రజలు సుఖ సంతోషాలతో తులతూగాలని, ఆ స్వామి వారినిప్రార్థించి, ప్రత్యేకంగా అన్నవరం స్వామి వారి సాలువ, కోనసీమ తిరుమల వాడపల్లి స్వామి వారి మహా ప్రసాదాన్ని, గంటా శ్రీనివాస రావు కి అశోక్ చక్రవర్తి మర్యాదపూర్వకంగా

## ప్రభుత్వ అధికారిక కార్యక్రమానికి నోచుకోని ఘంటసాల జయంతి వేడుకలు



**అనకాపల్లి,** డిసెంబర్ 03 తరంగాలు: ప్రముఖ తెలుగు సినీగాయకులు, గాన గంధర్వుడు, అమర గాయకుడు తెలుగుజాతి ముద్దుబిడ్డ ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారిక కార్యక్రమంగా నిర్వర్తించక పోవడం తెలుగు జాతిని, తెలుగు వారిని అవమానించడమే అవుతుందని సిద్దార్ధ సోషల్ సర్వీస్, కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు, భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత బల్లా నాగభూషణము తన ఆవేదనను తెలియజేస్తూ ఓ పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా బల్లా నాగభూషణము మాట్లాడుతూ తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రముఖ గాయకునిగా ప్రపంచ వ్యాప్తంగా కీర్తి ప్రతిష్ట లార్జించిన మహనీయుడని, కుంతీ విలాపం, పుష్పవిలాపం భగవద్గీత వంటి మహా ఆధ్యాత్మిక గ్రంథ కావ్యాన్ని తన గానామృతం ద్వారా పాడి తెలుగు భాష గొప్ప తనాన్ని, తెలుగు వారి గొప్పతనాన్ని , తెలుగు వారి ఆత్మగౌరవాన్ని విశ్వ వ్యాప్తము చేసిన అసమాన గాయకుడని , స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించిన స్వాతంత్ర్యయోధుడని , ప్రభుత్వం వారిచే పద్మశ్రీ బిరుదు పొందిన మహనీయ వ్యక్తియని అటువంటి మహనీయుడు ఘంటసాల జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం విస్మరించడము తెలుగు వారిని తెలుగు జాతిని అవమానించడమే అవుతుందని బల్లా నాగభూషణము రేపటి శ్రీ ఘంటసాల 103 వ జయంతి సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తక్షణమే ప్రభుత్వంస్పందించి ఘంటసాల 103 వ జయంతి కార్యక్రమాన్ని అధికారిక ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహించి తెలుగు జాతి గౌరవాన్ని దశ దిశలా వ్యాపించేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. మా సిద్దార్ధ సోషల్ సర్వీస్, కల్చరల్ అసోసియేషన్, ద్వారా సంస్థ స్థాపించిన 2004 సంవత్సరాల నుండి ప్రతీ ఏటా ఘంటసాల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్విరామముగా నిర్వహిస్తూ ఘంటసాల బల్లా నాగభూషణము తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కె.విజయ క్రిష్ణన్ కి వినతిపత్రం సమర్పించడం కూడా జరిగిందని బల్లా నాగభూషణము తెలిపారు

# విజయవంతంగా ముగిసిన రైతన్న మీకోసం



**హిరమండలం,**డిసెంబర్ 03 తరంగాలు: కూటమి ప్రభుత్వము రైతుల కోసం ఘనంగా గ్రామ గ్రామాన చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమం ముగింపు దినోత్సవం మండలంలో రైతులు అధికారులు మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనముగా నిర్వహించుకున్నారు. కలట రైతు సేవా కేంద్ర పరిధిలో జరిగిన ముగింపు సభలో తాసిల్దార్ జోగారావు మాట్లాడుతూ ప్రతి రైతు అభివృద్ధి చెందినట్లయితే దేశము అభివృద్ధి చెందుతుందని ఆయన కోరారు. మండల వ్యవసాయ అధికారి సంధ్య మాట్లాడుతూ ఈ రైతన్న మీకోసం కార్యక్రమంలో రైతుల సంక్షేమాన్ని కోసం ఎన్నో అవగాహన, సూచనలు ఇచ్చామన్నారు. సమాచారంతో కలిపి ప్రణాళికలు తయారు చేయడం జరిగిందని ఆమె అన్నారు. ఈ ప్రణాళికల వల్ల రాష్ట్ర సూక్ష్మ ఆర్థిక అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. మండల ఆర్టికల్చర్ అధికారి మంగమ్మ మాట్లాడుతూ ఉద్యానవన శాఖ ద్వారా ఎన్నో అదనపు ఆదాయ పంటలు చేసుకునేందుకు వీలున్నాయని వాటిని ప్రతి ఒక్క రైతు ఉపయోగించుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎ ఎంసి డైరెక్టర్ దాలిరాజు, సర్పంచ్ లీలావతి, పలువురు అధికారులు, రైతులు ప్రజాప్రతినిధులు, సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఉన్నారు.

## వినతిపత్రం పై వెంటనే స్పందించిన భీమిలి జోనల్ కమిషనర్



**తగరపువలస** డిసెంబర్ 03 తరంగాలు: సోమవారం భీమిలి జోనల్ కమిషనర్ అధ్యక్షతన జరిగిన స్పందన కార్యక్రమంలో స్థానిక 2వ వార్డు ప్రజా ప్రతినిదులు గ్రామాల్లో ఉన్నటువంటి ప్రధాన సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ వినతిపత్రం పై స్పందించిన కమిషనర్ అయ్యప్ప నాయుడు మంగళవారం సంబంధిత అధికారులను క్షేత్రస్థాయికి పంపించారు. 2వ వార్డు నమ్మివానిపెట గ్రామంలో స్మశానవాటికకు వెళ్లే రోడ్డు మార్గం పై దృష్టి పెట్టడం, గత వైసిపీ హయాంలో సగం లో ఆగిపోయిన రోడ్డును పూర్తి చెయ్యాలని, అందుకు సంబంధించిన నిధులు మంజూరు చేస్తామని సానుకూలంగా స్పందించారు. ఇంచార్జ్ ఏ ఈ భార్గవి, మరియు వర్క్ ఇన్స్పెక్టర్ జగదీష్, రోడ్డకు సంబంధించి అంచనాలు తయారుచేసి కమిషనర్ కి అందజేస్తామని తెలియజ ేశారు. త్వరలో వార్డు పర్యటనలో కమిషనర్ వస్తారని కావున వార్డు లో ఉన్నటువంటి సమస్యలు ఆయన దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి శిల్లా కరుణాకర్ రెడ్డి, భీమిలి నియోజకవర్గ బూత్ కమిటీ ఇంచార్జి శిల్లా వంశీ రెడ్డి, బిసి సెల్ సీనియర్ నాయుకులు నమ్మి మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

# వల్లూరులో గర్భిణులకు సాముహిక సీమాంతాలు

**విజయనగరం,**డిసెంబర్ 03 తరంగాలు: గర్భం దాల్చిన ప్రతి మహిళ వెంటనే అంగన్వాడీ కేంద్రాలలో పేరు నమోదు చేసుకోవాలని వల్లూరు అంగన్వాడి టీచర్ పి. వెంకటలక్ష్మీ స్పష్టం చేశారు. సీడీపీవో ఆదేశాల మేరకు బుధవారం ఉదయం వల్లూరులోని అంగన్వాడీ కేంద్రంలో పలువురు గర్భిణులకు సామూహిక సీమాంతం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పౌష్టికాహారం అందజేశారు. అంగన్వాడీలో ఇచ్చే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. శిశువు, చిన్నపిల్లల ఆహారము అలవాట్లపైన, తల్లిపాలు ప్రాముఖ్యత గూర్చి, గర్భవతులు, బాలింతలకు, పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. సరైన ఆహారపు అలవాట్లు, క్రమం తప్పకుండా వ్యాయామానికి తోడు రోజువారీ పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటే ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవచ్చని గర్భిణులకు



సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ ఆయా, చిన్నారుల తల్లిదండ్రులు ఉన్నారు.

## మత్స్యకారుల కుటుంబాలకు బియ్యం , నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శిరీష



**వజ్రపుకొత్తూరు,**డిసెంబర్ 03 తరంగాలు:మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన మత్స్యకారుల కుటుంబాలకు బియ్యం , నిత్యావసర వస్తువులు బుధవారము కొత్తపేట గ్రామంలో పలాస సభ్యులు గౌతు శిరీష పంపిణీ చేశారు. ఒక్కొక్క మత్స్యకార కుటుంబానికి 50 కేజీలు బియ్యం, ఆరు రకాల నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ ఇటీవలి ముంథా తుఫాన్ వల్ల ప్రభావితమైన మత్స్యకారుల కుటుంబాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, రాష్ట్ర ప్రభుత్వం మానవతా దృక్పథంతో ముందుకొచ్చిందని చెప్పారు. బాధితులకు ఆహార ధాన్యాలు, నిత్యవసర సరుకులు, అవసరమైన గృహోపకరణాలు తదితర సహాయ సామగ్రిని ప్రభుత్వం తరపున అందజేసి, వారిని ఆదుకునే చర్యలు చేపట్టింది. ఈ కార్యక్రమం ద్వారా తుఫాన్ ప్రభావం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న మత్స్యకారులకు తక్షణ ఉపశమనం కల్పించడమే ప్రభుత్వంలక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్ని కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు, మత్స్య శాఖ అధికారి ధర్మరాజు పాత్రో, ఫీల్డ్ ఆఫీసర్ కొండ నాగరాజు, టిడిపి సీనియర్ నాయకులు గోవింద్ పాపారావు, దున్న షణ్ముఖరావు, బైపల్లి నారాయణ, కర్ని రమణ, కంబాల దానేసు, వంక రామారావు ఎంపీడీవో రమేష్ నాయుడు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మన డబ్బులు మన లెక్కలు పై గ్రామ గ్రామాన అవగాహన



**బూర్జ,**డిసెంబర్ 03 తరంగాలు: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని మహిళా సంఘాల ఆర్థిక లావాదేవీలు సంఘ సభ్యులందరికీ పూర్తి అవగాహన కలిగి ఉండడానికి రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ వారి ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన మహిళా సంఘ సభ్యులకు అవగాహన కల్పిస్తున్నట్లు వెలుగు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. బుధవారం మకరజోల, అంబుగాం బోడ్లూరు, వీరభద్ర, హరిపురం, ముకుందాపురం, బిన్నాల మదనాపురం తదితర అన్ని గ్రామాలలో కూడా వీధి వీధినా మహిళా సంఘాలు ముమ్మరంగా సమావేశాలు జరిపించుకొని సంఘం పెట్టిన నుండి పొదుపులు, వాడుకున్న అప్పులు, ఇంటర్నల్ లెండింగ్ వల్ల సంఘానికి వచ్చిన వడ్డీలు, ప్రభుత్వం ద్వారా వివిధ స్థాయిలలో వచ్చిన రాయితీలు, తదితర అన్ని విధాలైన సంఘం ఆర్థిక లావాదేవీలను మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమంలో పూర్తిస్థాయిలో అన్ని ఆర్థిక లావాదేవీలపై సంఘ సభ్యులందరూ చర్చించుకుంటూ రికార్డుల్లో నమోదు చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమం పై మరింత విస్తృతంగా గ్రామాల్లో అవగాహన కల్పించడానికి సంఘ సభ్యురాలుగా ఉంటూ విద్యావంతురాలై చురుకుగా పని చేయగలిగిన వారిని రిసోర్స్ పర్సన్స్ గా గుర్తించి తగు శిక్షణ ఇప్పించి శత శాతం గ్రామాల్లో అన్ని సంఘాలలో సభ్యులందరికీ ఆర్థిక లావాదేవీలపై ముందు ముందు అవగాహన కల్పిస్తున్నట్లు కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘాల ప్రతినిధులు, స్వయం శక్తి సంఘాల లీడర్లు, సభ్యులు, వి.వో.ఏ.లు పాల్గొన్నారు.

## నేడు అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో అయ్యప్ప స్వామి అంబలం పూజ

**తగరపువలస** డిసెంబర్ 03 తరంగాలు:స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం సాయంత్రం 6 గంటలకు అవంతి ఇంజనీరింగ్ కళాశాల ల అధినేత మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు స్వామి ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా అయ్యప్ప స్వామి అంబలం పూజ కార్యక్రమం నిర్వ హించడం జరుగుతుందని ఈ మహా పడి పూజ బ్రహ్మ శ్రీ ప్రవీణ్ కుమార్ నంబూద్రి ( కేరళ తంత్రి ) వారిచేపూజ, శ్రీరస్తు భజన మండలి తులసి భాస్క ర్ వారి చేత మహా భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు బుదవారం పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఈ మహా పడి పూజ కార్యక్రమానికి తగరపు వలస పరిసర ప్రాంతాలలో ఉన్న అయ్యప్ప స్వామి, భవానీ, శివస్వాములు, మాలధారణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు తీసుకోవలసిందిగా కోరారు.

??



# చక్కని చుక్క నడుము మడతలో దాగిన రహస్యం

నేహా శెట్టి పరిచయం అవసరం లేదు. టిల్లు గాని గాళ్ ఫ్రెండ్ కి బోలెడంత ఫాలోయింగ్ ఉంది. తన దగ్గర ఎరక్కపోయి ఇరుక్కుపోతే ఎట్టుంటదో ప్రాక్టికల్ గానే చూపించింది ఈ బ్యూటీ.నేహా శెట్టి పరిచయం అవసరం లేదు. టిల్లు గాని గాళ్ ఫ్రెండ్ కి బోలెడంత ఫాలోయింగ్ ఉంది. తన దగ్గర ఎరక్కపోయి ఇరుక్కుపోతే ఎట్టుంటదో ప్రాక్టికల్ గానే చూపించింది ఈ బ్యూటీ. డీజే టిల్లు బ్లాక్ బస్టర్ విజయం సాధించడంలో నేహా శెట్టి పనితనాన్ని తక్కువ చేయలేం. టిల్లుతో పోటీపడి మరీ నటించింది ఈ కన్నడ బ్యూటీ. నటించిన తొలి సినిమా %-%రొమాంటిక్%-%(ఆకాష్ పూరి హీరో)లోను ఎంతో అందంగా కనిపించిన నేహా %-%గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి%-%లో అద్భుత నటనతో ఆకట్టుకుంది. ఈ భామ క్యూట్ లుక్స్, మతి చెడే బోల్డ్ ఫ్యాషన్ షూట్ లకు ప్రత్యేకించి ఫాలోయింగ్ ఉంది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన డూడ్ బ్లాక్ బస్టర్ విజయం అందుకోగా, ఇందులో నేహాశెట్టి కామియో అప్పియరెన్సుకు మంచి మార్కులే పడ్డాయి.తాజాగా టిల్లు గాని బ్యూటీ ఆరెంజ్ కలర్ పరికిణీలో మతులు చెడగొడుతోంది. ఇదిగో ఇలా స్పెషల్ వెదర్ లో అద్భుతమైన బ్యాక్ గ్రౌండ్ లో నేహా ఇచ్చిన ఫోజులు కుర్రకారు హృదయాలలో గిలిగింతలు పెడుతున్నాయి. ఒక ఫోజ్ లో నేహా తన వీపందాన్ని నడుము మడతలను ప్రదర్శిస్తోంది. ఫోటోషూట్ లో ఇది వెరీ స్పెషల్.. అందుకే ఈ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో సునామీ స్పీడ్ తో వైరల్ అయిపోతోంది. శెట్టి నడుము మడతల సొగసును యూత్ తెగ వర్ణించడంలో బిజీ అయిపోతోందినేహా శెట్టి టోన్డ్ ఫిజిక్ ని హైలైట్ చేసే డిజైనర్ లుక్ ఇది. ఆరెంజ్ పరికిణీకి గోల్డ్ కలర్ బార్డర్ మరింత అందాన్ని పెంచింది. మేకప్ లెస్ లుక్ లో శెట్టి ఎంతో బ్యూటిఫుల్ గా కనిపిస్తోంది. ఎంపిక చేసుకున్న దుస్తులకు తగ్గట్టే ఆభరణాలను కూడా ధరించింది. ఈ ఆకర్షణీయమైన ఫోటోషూట్ సోషల్ మీడియాల్లో వైరల్‌గా మారుతోంది. యువనటి స్పీడ్ కి తగ్గట్టుగా ఈ ఫోటోషూట్ అద్భుతంగా కుదిరింది. టిల్లు గాని గాళ్ హీటెక్కిస్తోంది! అంటూ అభిమానులు దీనిపై వ్యాఖ్యానిస్తున్నారునేహా శెట్టి తెలుగులో నటిస్తూనే కన్నడ పరిశ్రమలోను అవకాశాల కోసం ప్రయత్నిస్తోంది. పలు కన్నడ చిత్రాల్లోను ఈ బ్యూటీ నటించినా అక్కడ బిగ్ బ్రేక్ కోసం ఎదురు చూస్తోంది. ఇలాంటి సమయంలో కాంతార ఫేం రిషబ్ శెట్టి నేహాకు మంచి అవకాశం కల్పించారని గుసగుసలు వినిపిస్తున్నాయి.



## సోలోగా కొట్టాలనుకున్నారు
# కానీ చేతులెత్తేసారు!

మరి 2025 లో అలాంటి భామలు టాలీవుడ్లో ఎలాంటి సక్సెస్ లు అందుకున్నారు? అంటే ఆ సినిమా ఫలితాలు ఏమాత్రం ఆశాజనకంగా కనిపించడం లేదుఏ హీరోయిన్ లేడీ ఓరియేంటెడ్ ఛాన్సులు అంత సులభంగా వదులుకోదు. కమర్శియల్ సినిమాలు పది చేసినా? సోలోగా ఒక్క సినిమా తో థియేటర్ కు ఆడియన్స్ ను రప్పించగలిగితే? ఆ గౌరవం..గుర్తింపు వేరే లెవల్లో ఉంటుంది. సరైన కథ పడితే బాక్సాఫీస్ ను రూల్ చేయగల నటీమణులు చాలా మంది ఉన్నారు. అయితే అవకాశాలే అరుదుగా వస్తుంటాయి. మరి 2025 లో అలాంటి భామలు టాలీవుడ్లో ఎలాంటి సక్సెస్ లు అందుకున్నారు? అంటే ఆ సినిమా ఫలితాలు ఏమాత్రం ఆశాజనకంగా కనిపించడం లేదు. రెండేళ్ల క్రితం స్వీటీ అనుష్క మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టితో ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందేకానీ ఆ సినిమా యావరేజ్ గా ఆడింది. అరుంధతి తర్వాత ఆ రేంజ్ హిట్ కోసం అనుష్క ఎంతో కాలంగా ఎదురు చూస్తోంది. ఈ క్రమంలోమిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టితో ఓ ప్రయత్నం చేసింది. కానీ అంచనాలు అందుకోలేదు. దీంతో అమ్మడికి మళ్లీ క్రిష్ లైన్ లోకి వచ్చి 'ఘాటీ' కథ చెప్పాడు. కొన్ని వాస్తవ సంఘటనులు ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించాడు. ఈ ఏడాది భారీ అంచనాల మధ్యే రిలీజ్ అయింది. కానీ వాటిని అందుకోవడంలో విఫలమైంది. అలాగే మహానటి తర్వాత కీర్తి సురేష్ చాలా లేడీ ఓరియేంటెడ్ చిత్రాలు చేసిందికానీ ఏది బ్లాక్ బస్టర్ అవ్వలేదు. ఈ మధ్యనే రివాల్వర్ రీటా అంటూ మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సినిమాపై అమ్మడు చాలా ఆశలు పెట్టుకుంది. కానీ నిరాశ తప్పలేదు. అంతకు ముందు రిలీజ్ అయిన రఘుతాతగుడ్ లక్ సఖిమిస్ ఇండియా చిత్రాలు నిరుత్సాహ పరిచాయి. ఉమెన్ సెంట్రిక్ చిత్రాలతో తానో బ్రాండ్ అవ్వాలనుకుంది. కానీ ఆ రేంజ్ సక్సస్ లు మాత్రం మహానటి తర్వాత పడలేదు. ఇంకా మాలీవుడ్ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ కూడా ఇటీవలే పరదాతో అలరించాలనుకుంది. కానీ ప్రేక్షకులు పెదవి విరిచేసారు.దీంతో కమర్శియల్ చిత్రాలకు ఇస్తోన్న ప్రాధాన్యత ప్రేక్షకులకు లేడీ ఓరియేంటెడ్ చిత్రాలకు ఇవ్వడం లేదని అసంతృప్తిని వ్యక్తం చేసింది. అలాగే మిల్కీబ్యూటీ తమన్నా %-%ఓదెల 2%-% తో సోలోగా సత్తా చాటాలనుకుంది. సంపత్ నంది నిర్మించిన సినిమా కావడంతో? సంథింగ్ ఉంటుందనే అంచనాలతోనే రిలీజ్ అయింది. కానీ కంటెంట్ ప్రేక్షకులకు కనెక్ట్ అవ్వలేదు. రెగ్యులర్ చిత్రంగానే ఉందన్న విమర్శ వ్యక్తమైంది. అలా 2025లో రిలీజ్ అయిన లేడీ ఓరియేంటెడ్ లు ప్రతికూల ఫలితాలతోనే సరిపెట్టాల్సి వచ్చింది.



# టాలీవుడ్ లో అలా చూసి షాక్ అయ్యాను : దుల్కర్

మలయాళ స్టార్ హీరో అయిన దుల్కర్ సల్మాన్ ఈ విషయమై మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.%సినిమా ఇండస్ట్రీలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా 8 గంటల పని డిమాండ్ వినిపిస్తున్న విషయం తెలిసింది. సాధారణ నటీనటులు మాత్రమే కాకుండా స్టార్ హీరోయిన్స్ సైతం షూటింగ్ కేవలం 8 గంటలు మాత్రమే ఉండాలి అనే డిమాండ్ చేయడం వల్లే ఇప్పుడు దేశవ్యాప్తంగా ఈ చర్చ జరుగుతోంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దేశవ్యాప్తంగా గుర్తింపు ఉన్న హీరోయిన్ అయినా దీపిక పడుకొనే 8 గంటల పని డిమాండ్ కారణంగా ఆమెకు పలు సినిమా ఆఫర్లు చేజారాయి అనేది టాక్. అయినా కూడా తాను తన డిమాండ్ ని వెనక్కి తీసుకోవడం లేదు. ఏ నిర్మాత అయితే ఎనిమిది గంటల పని కి ఒప్పుకుంటాడో ఆ సినిమానే దీపిక చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇది తన ఒక్కదాని కోసం కాదని సినిమాలో నటించే అలాగే సినిమా కోసం పనిచేసే ప్రతి ఒక్కరి ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు దీపిక ఆమధ్య ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది.బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపిక....దీపిక డిమాండ్ ని తప్పుపడుతున్న నిర్మాతలు ఉన్నారు. అలాగే నటీనటులు కూడా ఉన్నారు. సినిమా అనేది ఒక ఉద్యోగం కాదని, సినిమా అనేది టైం పెట్టుకుని చేసేది కాదని చాలామంది అంటున్నారు. షూటింగ్ గ్యాప్ లో మీరు విశ్రాంతి తీసుకునే అవకాశం ఉంటుంది. అలాగే రెగ్యులర్ షూటింగ్ ఉండదు. కనుక రోజుకు ఇన్ని గంటలు మాత్రమే షూటింగ్ చేయాలి అనే నిబంధన పెట్టుకుని వర్క్ చేస్తే కచ్చితంగా నిర్మాత లాస్ అవుతాడని అలాగే సినిమా అనుకున్న సమయం కి పూర్తి కాదని ఇండస్ట్రీలోని కొందరు దీపిక డిమాండ్ ని తిరస్కరిస్తున్నారు. బాలీవుడ్ లో మాత్రమే కాకుండా సౌత్ సినిమా ఇండస్ట్రీలో కూడా ఈ విషయమై ప్రముఖంగా చర్చ జరుగుతుంది. తాజాగా సౌత్ స్టార్ హీరోలు అయినా దుల్కర్ సల్మాన్ మరియు రానా స్పందించారు. వారిద్దరు కలిసి నటించిన కాంత సినిమా ప్రమోషన్ సందర్భంగా ఈ విషయమై తమ అభిప్రాయాన్ని చెప్పుకొచ్చారు. ఇద్దరు కూడా పని గంటల డిమాండ్ ని తోసిపిచ్చారుదుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ...మలయాళ స్టార్ హీరో అయిన దుల్కర్ సల్మాన్ ఈ విషయమై మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. మలయాళ సినిమాలు చేస్తున్నప్పుడు షూటింగ్ ఎప్పుడు పూర్తి అవుతుందో క్లారిటీ ఉండేది కాదు. ఒక సినిమా షూటింగ్ మొదలుపెట్టాం అంటే ఆ రోజు అనుకున్న సీన్స్ పూర్తి చేయాల్సి ఉంటుంది. అలా చేయకపోతే నిర్మాతకి ఆర్థిక భారం పెరుగుతుంది. అందుకే కొన్ని సందర్భాల్లో ఎక్కువ పని గంటలు చేయాల్సిన అవసరం ఉంటుంది అని దుల్కర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే తాను తెలుగులో చేసిన మొదటి సినిమా మహానటి షూటింగ్ సమయంలో ఆశ్చర్యకరమైన సంఘటనలు చూశానని చెప్పుకొచ్చాడు. షూటింగ్ సాయంత్రం 6 గంటల వరకే పూర్తి చేసి ఇంటికి పంపించేవారు. అప్పటి వరకు నేను ఎన్నో సినిమాల్లో నటించాను.. కానీ ఎప్పుడూ అలా ఆరు గంటలకు ఇంటికి పంపించిన దాఖలాలు లేవని దుల్కర్ సల్మాన్ సరదాగా తన సినిమా ఇండస్ట్రీ అయినా మలయాళ సినిమా ఇండస్ట్రీపై కామెంట్స్ చేశాడువాళ్లకి కౌంటర్ ఇచ్చిన రానా..తమిళ సినిమా ఇండస్ట్రీలో రెండో శనివారాలు సెలవు ఉంటుంది. అది అందరికీ మంచిదని దుల్కర్ అభిప్రాయం వ్యక్తం చేశాడు. ఒక సినిమా ఒకే రోజు ఎక్కువ గంటలు పనిచేయడం ద్వారా తక్కువ ఖర్చుతో పూర్తి అవుతుంది. అదనంగా ఒకరోజు చేయడం వల్ల ఎక్కువ ఖర్చు అవుతుంది కనుక నిర్మాతగా ఆలోచించినప్పుడు 8 గంటల పని అనేది సినిమా ఇండస్ట్రీలో వర్కౌట్ కాదని, ఒకవేళ అలా చేస్తే నిర్మాతకి నష్టం అని దుల్కర్ అభిప్రాయం వ్యక్తం చేశాడు. ఇక రానా మాట్లాడుతూ సినిమా అనేది ఒక లైఫ్ స్టైల్, ఉద్యోగం కాదు. సినిమాలో నటించాలా వద్దా అనేది వారి వారి అభిప్రాయం. సినిమా సినిమాకి అవసరాలు వేరువేరుగా ఉంటాయి. ఫ్యాక్టరీలో పని చేసినట్లుగా 8 గంటలు మాత్రమే పనిచేస్తాం అంటే ఇక్కడ వీలుపడదు. ఒక సీన్ బాగా పండాలంటే 8 గంటలు కాదు పది గంటలు అయినా కష్టపడాల్సి ఉంటుంది. అలా కష్టపడేందుకు సిద్ధపడ్డప్పుడు మాత్రమే ఇండస్ట్రీలోకి రావాలని రానా సూచించాడు. ఎనిమిది గంటల పని మాత్రమే కావాలి అంటే వేరే ఉద్యోగం చూసుకోవాలని రానా సున్నితంగా 8 గంటల పని డిమాండ్ చేస్తున్న వారికి కౌంటర్ ఇచ్చాడు.

## ఆ సినిమాకు లైన్ క్లియర్..ఎటాక్ ఒక్కటే ఆలస్యం



రణవీర్ సింగ్ కథానాయకుడిగా ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన దురంధర్ రిలీజ్ కు రెడీ అయింది.రణవీర్ సింగ్ కథానాయకుడిగా ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన దురంధర్‌లీజ్ కు రెడీ అయింది. డిసెంబర్ 5న భారీ అంచనాల మధ్య రిలీజ్ అవుతుంది. తాజాగా ఈ సినిమా సెన్సార్ పనులు ముగించుకుంది. సినిమాలో భారీ హింసాత్మక సన్నివేశాలుండటంతో సెన్సార్ సర్టిఫికెట్ జారీ చేసింది. దీంతో సినిమా పెద్దలకు మాత్రమేనని క్లారిటీ వచ్చేసింది. ఈ మధ్య కాలంలో సర్టిఫికెట్ సినిమాలకు మంచి డిమాండ్ కనిపిస్తుంది.

# ఈడీ ముందు రామ్ చరణ్ హీరోయిన్...!

రామ్ చరణ్ మొదటి సినిమా 'చిరుత'తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ నేహా శర్మ. చరణ్ కెరీర్‌లో దూసుకు పోతే, నేహా శర్మ మాత్రం అనవసరపు ప్రయత్నాలు, సినిమాల కారణంగా ఇంకా ఆఫర్ల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. స్టార్ హీరోయిన్ మెటీరియల్ అయినప్పటికీ ఈ అమ్మడికి ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదు. తెలుగులో ఈమె చేసిన సినిమాలు చాలా తక్కువే అయినా కూడా ఇప్పటికీ మంచి గుర్తింపును కలిగి ఉంది అనడంలో సందేహం లేదు. ప్రస్తుతం బాలీవుడ్, పంజాబీ సినిమాల్లో నటిస్తున్న ఈ అమ్మడు సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం ద్వారా అన్ని చోట్ల వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. తెలుగు ప్రేక్షకుల్లో ఈమెకు ఉన్న గుర్తింపు కారణంగా సోషల్ మీడియాలో ఒక ఫోటో షేర్ చేసిన వెంటనే తెలుగు మీడియాలో ఈమె గురించి ప్రత్యేకంగా చర్చ జరగడం మనం చూస్తూ ఉంటాబెట్టింగ్ యాప్స్ ప్రమోషన్..తాజాగా ఈ అమ్మడి గురించి మరోసారి వార్తలు వస్తున్నాయి. అయితే ఈసారి ఫోటోలు, సినిమాల గురించి కాకుండా ఒక కేసు విషయమై ఈమె వార్తల్లో నిలిచింది. ఒక బెట్టింగ్ యాప్ ను ప్రమోట్ చేసినందుకు గాను ఈమెపై ఈడీ కేసు ఫైల్ చేసిందని సమాచారం అందుతోంది. కొంత కాలం పాటు ఆ బెట్టింగ్ యాప్ ను తన సోషల్ మీడియా ప్లాట్ ఫామ్‌లో ప్రచారం చేయడంతో పాటు, పలు వేదికల మీద కూడా ఆ యాప్ ను ఈమె ప్రమోట్ చేసిందని, తద్వారా భారీ మొత్తంలో డబ్బును సొంతం చేసుకుందని ఈడీ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆర్థిక నేరాలకు పాల్పడ్డట్లుగా ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో తాజాగా ఆమెను ఈడీ అధికారులు ప్రశ్నించారు. సుదీర్ఘ సమయం పాటు ఆమెను అధికారులు పలు ప్రశ్నలతో విచారించారని మీడియా వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. అయితే ఈ విచారణ ఎంత వరకు సాగింది అనే విషయంలో ఎలాంటి క్లారిటీ లేదునేహా శర్మ పై ఈడీ అధికారులు కేసు..కేవలం నేహా శర్మ మాత్రమే కాకుండా పలువురు బాలీవుడ్ స్టార్స్, ఇతర భాషల స్టార్స్ సైతం బెట్టింగ్ యాప్స్ ను గతంలో ప్రమోట్ చేసినందుకు గాను ఇప్పుడు విచారణ ఎదుర్కొంటున్న విషయం తెల్సిందే. గతంలో తెలిసి తెలియక, ఇంతగా డ్యామేజ్ జరుగుతుందనే విషయం ఊహించని కారణంగానే వీరు అంతా బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేసినట్లుగా చెబుతున్నారు. అంతే కాకుండా బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులు పెద్ద మొత్తంలో డబ్బులు ఇచ్చినట్లుగా జరుగుతున్న ప్రచారంను కొందరు సెలబ్రిటీలు కొట్టి పారేస్తున్నారు. వారు ఇచ్చిన డబ్బుతో ఆస్తులు కూడబెట్టలేదని ఇటీవల ఒక సెలబ్రిటీ అసహనం వ్యక్తం చేస్తూ కామెంట్స్ చేశాడు. ఎప్పుడైతే బెట్టింగ్ యాప్స్ ఇల్లీగల్ అని తెలిసిందో అప్పటి నుంచే దాదాపు అందరు సెలబ్రిటీలు సైతం ఆ యాప్స్ ను ప్రమోట్ చేయడం మానేసిన విషయం తెల్సిందేబాలీవుడ్‌తో పాటు పంజాబీ సినిమాలు..నేహా శర్మకు భారీ మొత్తంలో డబ్బు వచ్చి పడింది అనేది అవాస్తవం అని ఆమె సన్నిహితులు చెబుతున్నారు.



Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at ,HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com